జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 252 విశాఖపట్నం | శనివారం 28 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00







# ముగ్గులో.. ముగ్గురు..!

## బీజేపీ ప్రసాదం ఎవరికి...?

రెండు తెలుగు రాష్ట్రాల మీద చాలా కాలానికి బీజేపీకి దయ కలిగింది అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ కాస్తా అయినా పార్టీని లేపాలీ అంటే ముందు అక్కడ నుంచి ఎంతో కొంత ప్రాతినిధ్యం పార్లమెంట్ లో ఉండేలా చూడాలని కూడా పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. ఈ మేరకు గట్టిగా ఫోకస్ పెట్టి తెలంగాణాకు ఒక రాజ్యసభ ఏపీకి ఒక రాజ్యసభ సీటుని ఆఫర్ చేయాలని కాషాయ దళం చూస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ నుంచి ముగ్గురు రేసులో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. అందులో ఒకరు ఈ మధ్యనే రాజ్యసభ నుంచి రిటైర్ అయిన కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి. ఆయన ఏపీలో చూస్తే బిగ్ షాట్. అంగ బలం అర్థం బలం దండీగా ఉన్న వారు. అంతే కాదు ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు. దాంతో రానున్న ఎన్నికల్లో పార్టీకి ఉపయోగపడుతారు అన్న ఆలోచనతో కొందరు ఆయన పేరుని ప్రతిపాదిస్తున్నారు అని తెలుస్తోంది. ఇక మరో పేరుగా కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి వినిపిస్తోంది. ఆమె కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు సార్లు లోక్ సభ నుంచి ఎంపీ అయ్యారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. ఆమె 2014 తరువాత బీజేపీలో చేరారు. ఎనిందేళ్ళుగా ఆమె పార్టీలో పనిచేస్తున్నారు. ఎన్టీయార్ తనయగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. అదే సమయంలో నిబద్ధతతో పనిచేసే నాయకురాలు అని పార్టీ గుర్తించి జాతీయ స్థాయిలో పార్టీ పదవులు కట్టబెట్టింది. ఆమె బీజేపీలో చేరినప్పటి నుంచి రాజ్యసభ సీటు ప్రామిస్ అయితే ఉందని చెబుతారు. ఇపుడు సరైన సమయం వచ్చింది కాబట్టి అది ఫుల్ ఫిల్ చేస్తారు అని భావిస్తున్నారు. ఆమెను చాన్స్ ఇస్తే ఏపీలో పార్టీ బలోపేతం అవుతుందని చూస్తున్నారు. కోస్తా బెల్ట్ లో బలమైన సామాజికవర్గానికి ఊపు వస్తుంది అని కూడా అంటున్నారు. ఇక మూడవ పేరుగా రాష్ట్ర మాజీ మంత్రి తాజాగా రాజ్యసభ పదవి నుంచి రిటైర్ అయిన టీజీ వెంకటేష్ పేరు పరిశీలిస్తున్నారు అని తెలుస్తోంది. ఆయన రాయాలసీమలో బలమైన నాయకుడిగా ఉన్నారు. అక్కడ పార్టీ లేవాలీ అనుకుంటే టీజీ సేవలు ఉపయోగపడుతాయని కూడా అంచనా వేస్తున్నారు. మొత్తానికి ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. బీజేపీ ఉత్తరాది కోటా నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెరో ఎంపీ సీటు ఇవ్వాలని చూస్తోంది. మరి ఆ పెద్ద మనుషులు ఎవరో ఆ లక్కీ చాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాల్సి ఉంది.

# వచ్చే ఎన్నికల్లో 40 శాతం సీట్లు యువతకే..

## తొలి రోజు మహానాడులో ఉత్సాహంగా చంద్రబాబు

ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి : వచ్చే పార్వత్రిక ఎన్నికల్లో 40 శాతం సీట్లు యువతకే కేటాయిస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఒంగోలులో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైన మాహానాడులో ఆయన జ్యోతి వెలిగించి మహానాడును ప్రారంభించారు. అనంతరం అధ్యక్షోపాన్యాసం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాజకీయ పార్టీల్లో యువతను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని, పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పని చేసే వాళ్లకే అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర అప్పుల భారం రూ. 8 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. వైసీపీ అవినీతి వల్లే రాష్ట్రం దివాళా తీసిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం లేదని, అంతా మోసకారి సంక్షేమమే జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. ఉమ్మడి ఏపీలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్బి) వార్షిక దినోత్సవ వేడుకల్లో ప్రధాని నా పేరును ప్రస్తావించకపోవచ్చు, కానీ నా కృషి వల్లే ఐఎస్బి హైదరాబాద్‌కు వచ్చిందనే విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. అది నాకు సంతృప్తినిసుందని చంద్రబాబు చమత్కరించారు. పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మద్యం, గంజాయి డ్రగ్స్‌తో రాష్ట్రాన్ని నేరాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. కేంద్రం దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ప్రాజెక్టులు కట్టడం చేతకాకపోతే ప్రభుత్వం గద్దె దిగిపోవాలని చంద్రబాబు పేర్కొన్నారు. కోనసీమను సర్వనాశనం చేయడానికి కులాల మధ్య చిచ్చు పెడతారా..? అంటూ చంద్రబాబునాయుడు మండిపడ్డారు. అంబేద్కర్ పై అభిమానం ఉంటే అమరావతిలో విగ్రహం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కోనసీమలో అల్లర్లకు వైసీపీయే కారణమని, వారే మనుషుల్ని పెట్టుకుని అమలాపురంలో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. వారి ఇళ్లను వారే తగలబెట్టుకుని ఇతరుల పై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఇళ్ళు తగలబడిపోతుంటే అక్కడున్న పోలీసులు ఏం చేశారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ పరిపాలన చేతకాక, అప్పులు పుట్టక, పథకాలు కొనసాగించలేక మధ్యంతర ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారని వివరించారు. ఆయనకు ఈ సారి ఎన్నికల్లో ఎలా బుద్ది చెప్పాలో ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. చరిత్ర ఉన్నంత వరకూ (మిగతా 2లో..)



# రుతుపవనాలొస్తున్నయ్..

## రెండు, మూడు రోజుల్లో కేరళకు చేరుకుంటయ్


భారత వాతావరణ శాఖ తీపి కబురు చెప్పింది. మరో రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించనున్నాయని ప్రకటించింది. అయితే ముందుగా కేరళ తీరాన్ని రెండు రోజుల్లో తాకనున్నట్లు వెల్లడించింది ఐఎండీ. నైరుతి రుతుపవనాల పురోగమనానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అక్కడక్కడ వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని ఐఎండీ వెల్లడించింది. రాబోయే 5 రోజులు దేశంలో వడగాలుల పరిస్థితులు ఉండవని తెలిపింది. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో వర్షాలు కురుస్తాయని.. వచ్చే 2 రోజులు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు



దక్షిణ అరేబియా సముద్రంలోని మరిన్ని ప్రాంతాలు, లక్షద్వీప్‌లోని కొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించాయని వెల్లడించింది. 24 గంటల్లో కేరళ తీరం, ఆగ్నేయ అరేబియా సముద్రంలో మేఘాల ఉనికి పెరిగిందని తెలిపింది. ఈ సారి సాధారణం కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకబోతున్నాయని అధికారులు తెలిపారు. భారత వాతావరణ శాఖ తీపి కబురు చెప్పింది. మరో రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించనున్నాయని ప్రకటించింది. అయితే ముందుగా కేరళ తీరాన్ని రెండు రోజుల్లో తాకనున్నట్లు వెల్లడించింది ఐఎండీ. నైరుతి రుతుపవనాల పురోగమనానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అక్కడక్కడ వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని ఐఎండీ వెల్లడించింది. రాబోయే 5 రోజులు దేశంలో వడగాలుల పరిస్థితులు ఉండవని తెలిపింది.

(మిగతా 2లో..)

# డ్రోన్ ఫెస్టివల్‌లో డ్రోన్‌ను ఎగరేసిన మోదీ




న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: బెంగళూరుకు చెందిన ఫుల్ స్టాక్ డ్రోన్ టెక్నాలజీ కంపెనీ ఆస్టేరియా ఏరోస్పేస్ లిమిటెడ్ డ్రోన్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 2022లో పాల్గొంది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ , డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కలిసి ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నాయి. రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ ఎగ్జిబిషన్ శనివారంతో ముగియనుంది. ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. ఆస్టేరియా ఏరోస్పేస్ లిమిటెడ్ రూపొందించిన డ్రోన్‌ను ఎగురవేశారు. (మిగతా 2లో..)

# నల్లబెల్లం నిల్వ, రవాణా నేరం కాదు.. జప్తు చేయటానికి వీల్లేదు: హైకోర్టు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: నల్లబెల్లం కలిగి ఉండటం.. రవాణా ఎంతమాత్రం నేరకాదని హైకోర్టు స్పష్టం చేసింది. నల్లబెల్లం నిల్వలను జప్తు చేయటానికి వీల్లేదని తేల్చిచెప్పింది. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం సంతపేట మార్కెట్‌లో బెల్లం వ్యాపారం చేస్తున్న వాసిరెడ్డి గంగరాజు దుకాణంలో ఈ ఏడాది మార్చి 12వ తేదీన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) అధికారులు తనిఖీలు నిర్వహించి షాపులో నిల్వవున్న 25,250 కిలోల నల్లబెల్లాన్ని జప్తు చేశారు. ప్రొహిబిషన్ సవరణ చట్టం కింద ఆయనపై కేసు నమోదు చేశారు. దీనిపై గంగరాజు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు విచారణ జరిపారు. పిటిషనర్ తరుపు న్యాయవాది రాజా దామోజీరావు వాదనలు వినిపించారు. నల్లబెల్లం నిషేధిత సరకుకాదని ప్రభుత్వమే జీవో జారీ చేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. అధికారులు జప్తుచేసిన స్టాకును అలాగే ఉం చటంతో నిరుపయోగంగా మారుతుందని దీనివల్ల పిటిషనర్‌కు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. నల్లబెల్లం కలిగి ఉండటం, రవాణా (మిగతా 2లో..)



ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# మాఫియాని మొదలుపెట్టింది యరపతినేని

కారంపూడి..మే27...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని సచివాలయం.1 వద్ద మండల వైయుస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒక్క శాసనసభ్యుడిగా ఉండి పల్నాడు ప్రాంతంలో పోలీసులను అడ్డుపెట్టుకొని పోలీస్ రాజ్యాన్ని నడిపింది నువ్వు కదా యరపతినేని అంటూ జెడ్ పి టి సి షఫీ అన్నారు పల్నాడు ప్రాంతంలో మాచర్ల నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పిన్నెల్లి పై నిందలు వేయటం యరపతినేనికి మంచి పద్ధతి కాదని ఆయన హితోవ పలికారు. అక్రమ క్వారీలు, మైనింగ్ మాఫియా ను యాదేచ్ఛం గా పల్నాడు లో తెరలిపి గురిగింజ



సామెతలా నువ్వు తప్పు చేసిన నువ్వు అక్రమాలకు పాల్పడి మా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయటం మానుకోవాలని మండల వైయున్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ పాతూరి రామిరెడ్డి అన్నారు బీసీ వర్గాల పై కపట ప్రేమ చూపిస్తున్న యరపతినేని నీ మైనింగ్ మాఫియా పై ఫిర్యాదు చేశారు అన్నా ఆరోపణతో పోలీసుల ద్వారా మా పార్టీ నాయకుడు గురువచారి ని ఇబ్బంది పెట్టింది ఎవరో పల్నాడు ప్రాంతవా సులు అందరికి తెలిసిన నగ్న సత్యమని ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము చంద్రశేఖర్ అన్నారు. చంద్రబాబుతో పాటు ఏ కాదు దమ్ముంటే పిన్నెల్లితో తిరుపతి మేట్లు కాలినడకన నువ్వు ఎక్కగలవా అని ధ్వజమెట్టరు. రాష్టంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఉందని అయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో మీ జేబులు నింపుకున్నారే తప్ప రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని ఈ విషయాన్ని యరపతినేని గ్రహించాలని మండల వైయున్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ మధ్య కాలంలో నియోజకవర్గనికి తెలుగుదేశం వారు ఓ ఇంచార్జిని నియమించారాని అయన నియోజకవర్గంలో సుడిగాలిలా తిరగటవే తప్ప వైఎస్ఆర్సీపీ ని ఓడించే సత్తా లేదని అయన అన్నారు. పల్నాడు ప్రజల చిరకాల వాంఛ అయినా వారికపుడిశాల ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మా ఎమ్మెల్యే పిన్నెల్లి.రామకృష్ణరెడ్డి,మా పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు కే దక్కుతుందని కో ఆప్షన్ సభ్యులు ఏసోబు అన్నారు. ఇప్పటికే ప్రజలు తెలుగుదేశం పార్టీని చిదరించుకొని దూరం పెట్టారని నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తున్న పిన్నెల్లి పై ఇష్టనుసారంగా మాట్లాడితే మాచర్ల, గురజాల నియోజకవర్గంలో దేశం పార్టీ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బొమ్మన అల్లయ్య అన్నారు. ఈ సమావేశంలో కారంపూడి సర్పంచ్ రామావత్ ప్రమీల బాయ్ తేజ నాయక్ వైసీపీ యువజన విభాగం నాయకులు చిలుకూరు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు కోమ్మెర పిచ్చయ్య ఎంపీటీసీ ఆరిఫ్ ఆసం విజయభాస్కర్ రెడ్డి కోమటి నాయక్ శ్రీను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దిశాయాప్ ఉంటే రక్షణగా పోలీస్ ఉన్నట్లే: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



చీరాల, మే 27, ప్రజాపాలన : బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో, ఒక్కరోజు లోనే 1,22,870 మందితో రికార్డుస్థాయిలో దిశ యాప్ డౌన్లోడ్ చేయించడం, ఎంతో ఆనందంగా ఉందని, దిశ యాప్ ఫోన్ లో ఉంటే, పోలీసుల రక్షణ ఉన్నట్లే, అన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్జిందాల్ స్పష్టం చేశారు.చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల సెక్రటరీ వనమా. రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల.లక్ష్మణరావుల పర్యవేక్షణలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేణుగోపాలరావు అధ్యక్షతన, దిశాయాప్ పై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికారులని, కళాశాల యాజమాన్యం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా కలెక్టర్ సహకారంతో, ఒక్క రోజులోనే జిల్లాలో 1,22,870 మందితో, రికార్డ్ స్థాయిలో దిశా యాప్ డౌన్లోడ్ చేయించామని, తెలిపేందుకు ఆనందంగా ఉందన్నారు. దిశా యాప్ డౌన్లోడ్ చేసుకున్న తరువాత వివిధ కారణాలతో, కొంతమంది వారి మొబైల్ లలో దిశా యాప్ అన్ఇన్స్టాల్ చేస్తున్నారని, దిశా యాప్ ఆపదలో ఉన్నపుడు, తక్షణం రక్షణ పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దిశా యాప్ యొక్క సమాచారం, పోలీస్ డేటా సెంటర్ లో, స్టోర్ చేయబడుతుందని తెలియజేశారు.తదుపరి జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ, దిశా యాప్ మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుం దని, అందరి మొబైల్ లలో దిశా యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. యుక్త వయసులో మంచి మార్గంలో ప్రయాణించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, విద్యార్థులకు పిలుపు నిచ్చారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, మహిళారక్షణ కొరకు దిశాచట్టం తీసుకు రావడం జరిగిందని, దానిలో భాగంగానే, పోలీస్ స్టేషన్లలో దిశా రిసెప్షన్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని, సదరు రిసెప్షన్ నందు, శిక్షణ పొందిన మహిళా కానిస్టేబుళ్లు ఉంటారని, వారు స్టేషన్కు వచ్చిన ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, వెంటనే వారు ఇచ్చిన ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుంటారు. దిశా చట్టంలో భాగమే దిశాయాప్ అని, జిల్లాకలెక్టర్ విజయకృష్ణన్ సహకారంతో, జిల్లాలోని అన్నిప్రభుత్వశాఖలు కలిసి, సంయుక్తంగా ఒక్కరోజులోనే, జిల్లా వ్యాప్తం గా రికార్డ్ స్థాయిలో 1,22,870 మంది మొబైల్ ఫోన్లలో, దిశ యాప్ డౌన్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోనే ప్రతి ఒక్కరి మొబైల్ లో దిశయాప్ ఉండాలనే లక్ష్యంతో, ఈ డ్రైవ్ చేపట్టడం జరిగిందని వివరించారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు, దిశ యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని, దిశ ఎస్.ఓ.ఎస్.బటన్ ప్రెస్ చేస్తే నిమిషాల వ్యవధిలో, పోలీసులు మీ వద్దకు వచ్చి ఆదుకుంటారని, అలాగే ఒంటరి గా ఆటోలు, క్యాబ్లలో ప్రయాణించే మహిళలు, ట్రాక్ మై ట్రావెల్ ఆప్షన్ వినియోగించుకుంటే, వారు వెళ్లే రూట్ను ట్రాక్ చేస్తామన్నారు. ఆ వాహనం సరియైన మార్గంలో వెళ్ళనిచో, వెంటనే సంబంధిత ప్రాంతపు పోలీసులను,అప్రమత్తం చేస్తుందని తెలియచేసారు. స్మార్ట్ ఫోన్ ఉన్న మహిళలు, విద్యార్థినులు, యువతులు, ఈ దిశాయాప్ డౌన్లోడ్ చేసుకుని సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.రికార్డ్ స్థాయి లో 1,22,870 మంది మొబైల్ఫోన్లలో, దిశయాప్ డౌన్లోడ్ చేయడంలో, సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్కి, ప్రత్యక్షంగా పాల్గొన్న జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు, మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకుని, భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కొందరు విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడి,వారు జీవితంలో మంచి స్థాయిలోకి చేరుకోవడానికి, సలహాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం దిశా మెగాడ్రైవ్లో ఎక్కువ మంది ప్రజలతో, దిశ యాప్ డౌన్లోడ్ చేయించిన, పోలీసు అధికారులకు, మరియు ఇతర ప్రభుత్వశాఖల అధికారులకు, ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ కె .శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ పి.మహేష్, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వేణు గోపాలరావు, చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్, బాపట్ల డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, డిఎస్బి సీఐ ఏ.శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ సిఐ. కె.సూర్యనారాయణ, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## డ్రోన్ ఫెస్టివల్లో డ్రోన్ను ఎగరేసిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల రంగంలో భద్రత, నిఘా కోసం ఉద్దేశించిన డ్రోన్ ఇది. ఈ ఎగ్జిబిషన్లో 70కిపైగా ఎగ్జిబిటర్లు పాల్గొని వివిధ సందర్భాల్లో ఉపయోగించే డ్రోన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ.. ఈ దశాబ్దం చివరి నాటికి భారతదేశాన్ని గ్లోబల్ డ్రోన్ హబ్గా మార్చాలనే ఆకాంక్షను వెల్లడించారు. ఈ విజన్ను సాకారం చేసేందుకు భారత ప్రభుత్వం పరిశ్రమకు పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

# రుతుపవనాలొస్తున్నయ్..

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ హిమాలయ ప్రాంతంలో వర్షాలు కురుస్తాయని.. వచ్చే 2 రోజులు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ తెలిపింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరిన్ని ప్రాంతాలు, లక్షద్వీప్లోని కొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించాయని వెల్లడించింది. 24 గంటల్లో కేరళ తీరం, ఆగ్నేయ అరేబియా సముద్రంలో మేఘాల ఉనికి పెరిగిందని తెలిపింది. ఈ సారి సాధారణం కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకబోతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతమే నమోదు అవుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది.

## పెరుగుతున్న టమాటాలు

తిరుపతి, మే 27,:1టమాట క్రయ, విక్రయాలకు దేశంలోనే అతి పెద్దదైన మదనపల్లె టమాట మార్కెట్లో ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. వారం రోజులుగా ధరలను గమనిస్తే మే 7న మొదటి రకం టమాట ధరలు కిలో రూ.24?44, 8న రూ.27?50, 9, 10న రూ.30?52, 11, 12న రూ.35?56 మధ్య ధరలు పలికితే 13వ తేదీన రూ.39?60కు చేరుకున్నాయి. శుక్రవారం మదనపల్లె మార్కెట్కు వివిధ ప్రాంతాల నుంచి రైతులు 198 మెట్రిక్ టన్నులు తీసుకువచ్చారు. బహిరంగ మార్కెట్లో నాణ్యతను బట్టి రూ.50?80 వరకు విక్రయిస్తున్నారు. దీంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెడుతున్నారు.మే నెలలో వివాహాది శుభకార్యాలు అధికంగా ఉండటం.. వాతావరణంలో అనూహ్యంగా చోటుచేసుకుంటున్న మార్పులు, పంట దిగుబడులు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం మదనపల్లె నుంచి తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతులు జరుగుతున్నాయి.

# కాలువలకు మరమ్మత్తులు మరిచారు

ఒంగోలు, మే 27, ంతుపాన్లు, వరదలకు పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు ఈ ఏడాది వ్యవసాయ సీజన్ను ముందుగానే ప్రారంభించేందుకు సిద్ధమైన ప్రభుత్వం, అత్యంత ముఖ్యమైన సాగునీటి కాలువల మరమ్మతులను విస్మరించింది. ఖరీఫ్ సాగుకు జూన్ ఒకటో తేదీ నుంచే కాలువలకు నీటిని విడుదల చేయాలని ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టాలు, సోమశిల, రాయలసీమ తదితర ప్రాంతాల్లో కాలువలకు నీటి విడుదల షెడ్యూల్ను కూడా ఖరారు చేసింది. అదే సమయంలో, వేసవిలో చేపట్టాల్సిన ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఒఅండ్ఎం) పనులను ప్రభుత్వం అంతగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్లుగా కోవిడ్ వల్ల ఎక్కడా పనులు జరగలేదు. అంతకముందు రెండు, మూడేళ్లు కాలువల్లో పూడికతీత పనులతోపాటు తూటుకాడ, గుర్రపుడెక్క తొలగింపు, రెగ్యులేటర్ల మరమ్మతులను ప్రభుత్వం చేపట్టలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయకట్టు అభివృద్ధి సంస్థ (కాడా) సమావేశమై రూ.149.14 కోట్లతో 997 ఒఅండ్ఎం పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ పనుల నిర్వహణకు టెండర్లు పిలవాలా? లేక నామినేషన్లపై కేటాయించాలా? అనేది ఇంకా నిర్ధారణ అవ్వలేదు. ఒఅండ్ఎం పనులను పూర్తి చేసేందుకు కనీసం నెల రోజులపైనే సమయం అవసరం ఉంటుందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా కాలువలకు నీటిని విడుదల చేస్తే, అవి ఆయకట్టు చివరి భూములకు చేరడం కష్టమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ తొలుత కృష్ణా, గోదావరి డెల్టాలలోనే ప్రారంభమవుతుంది. గోదావరి డెల్టాకు జూన్ ఒకటిన, కృష్ణా డెల్టాకు జూన్ 10న నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో ఒఅండ్ఎం పనులు చేపట్టేందుకు సమయం ఉన్నప్పటికీ, కృష్ణా, గోదావరి డెల్టాల్లో పనులు చేపట్టేందుకు ఏమాత్రం గడువు సరిపోదు. ఈ నేపథ్యంలో కాలువలు, హెడ్ రెగ్యులేటర్స్, రెగ్యులేటర్లు, షట్టర్లకు మరమ్మతులు చేపట్టకుండానే నీటిని విడుదల చేస్తే, చివరి భూములకు నీరు చేరడం ఆలస్యమవుతుందని అధికారులు చెబు తున్నారు. గోదావరి డెల్టా కింద 10.38 లక్షల ఎకరాలు, కృష్ణా డెల్టా కింద 13.08 ఎకరాల ఆయకట్టు ఉంది.రాష్ట్రంలో డెల్టాల ఆధునికీకరణ పనులు పూర్తికాకపోవడంతో కాలువలు చాలా వరకు పూడుకుపోయాయి. కాలువ కట్టలు కూడా బలహీనంగానే ఉన్నాయి. ఐదారేళ్లుగా డెల్టాల ఆధునికీకరణ పనులను ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదు. దీంతో ఆయకట్టు చివరి భూములకు ఏటా సాగునీటి సమస్యలు తప్పడం లేదు. ఈ ఏడాది వేసవి ఆరంభంలోనే కాలువలకు మరమ్మతు పనులు చేపట్టినట్లయితే జూన్లో నీటి విడుదలకు ఇబ్బందులు లేకుండా ఉండేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే పనులు చేపట్టాలి.

## వరంగల్ చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం

వరంగల్ :వరంగల్ చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మను ఫ్యామిలి రెస్టారెంట్ లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెస్టారెంట్ పూర్తి గా కాలిపోయింది. రెస్టారెంట్ కింద ఉన్న బిగ్ సి షోరూం, ఇంకా ఇతర షాప్ లకు మంటలు అంటుకున్నాయి. తెల్లవారుజామున సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు. బిల్డింగ్ లో మూడు, నాలుగవ అంతస్థులో మను రెస్టారెంట్ నడుస్తోంది. మూడువ అంతస్థులో ఫర్నిచన్ పూర్తిగా కాలిపోయింది. నాలుగవ అంతస్థులో పాక్షికంగా కాలిపోయాయని అధికారులు వెల్లడించారు. షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారించారు. రెస్టారెంట్ ముందు క్లాత్ తో చేసిన డెకరేషన్ కు ముందుగా మంటలుఅంటుకున్నాయి. క్లాత్ బోర్డ్ కావడంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. రెస్టారెంట్ కింద ఉన్న బిగ్ సి షాప్ లోకి మంటలు విస్తరించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపు చేసింది. అదృష్టవశాత్తు ఎవరికి గాయాలు కాలేదు.

# వచ్చే ఎన్నికల్లో 40 శాతం సీట్లు యువతకే..

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ ఉంటుందన్నారు. పసుపు రంగు చూస్తే చైతన్యం వస్తుందన్నారు. రాజకీయం అంటే తమాషా కాదని, రాష్ట్రంలో ఉన్మాద పాలన కొనసాగుతుందన్నారు. చేతకాని దద్దమ్మ జగన్ వల్ల రాష్ట్రం పరువు పోతోందన్నారు. దావోస్లో సీఎం జగన్ ఎం చేస్తున్నారో చూశారా అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. గ్రీన్ కోతో టీడీపీ హయాంలో చేసిన ఒప్పందాన్ని ఇప్పుడు ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారు అంటూ విమర్శించారు. క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ప్రతి ఇంట్లో చర్చించుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ అండ్ కంపెనీ ఆదాయం పెరిగిందని, ఆయన అనుయాయూల ఆదాయం పెరిగిందని, ప్రజల ఆదాయం మాత్రం తగ్గిందని విమర్శించారు. ఈ ప్రభుత్వాన్ని నిలదీసే సమయం వచ్చిందని గుర్తు చేశారు. ఏపీలో ఉన్మాదపాలన సాగుతోందని ద్వజమెత్తారు. సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. రాకి కరెంటుకు కూడా బాదుడే బాదుడు మొదలు పెట్టారని విమర్శించారు. టీడీ పీ నేతల అక్రమ అరెస్టులతో తాను నిద్రలేని రాత్రులను గడపానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని విరోదులుగా చూస్తున్నారని అన్నారు. వైసీపీ తాటాకు తప్పుళ్లకు భయపడేది లేదని, ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని, ప్రజా సమస్యల పైనే మన పోరాటమని చంద్రబాబు మహానాడు వేదిక పై నుంచి పిలుపునిచ్చారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని, రోడ్ల పైకి రండి.. రైతులకు మళ్లీ మంచి రోజుల వస్తాయని, మోటార్లకు మీటర్లు పెట్టి రైతు మెడకు ఉరేసే పరి స్థితి తీసుకోస్తారా..? రాష్ట్రంలో నిత్యావసరాలు కొనే పరిస్థితి లేదు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను తీసేశారు. విదేశీ విద్య,పెళ్లి కానుక పథకాలన్నీ ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బాదుడే బాదుడు కొనసాగుతుందని మండి పడ్డారు. వైసీపీకి అభివృద్ధి చేయడం చేతకాకపోతే చేతనైన వాళ్లను పక్కన పెట్టుకోవాలని చంద్రబాబు హితవు పలికారు. పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన చేస్తున్నారని, కేసులు, లాఠీలతో భయపడే ప్రశ్నే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు అందరూ ఆలోచించాలన్నారు. ఉన్నాది చేతిలో పోలీసులు బలికావద్దని సూచించారు. తప్పులు పనులు చేస్తే ఎవరిరీ వదిలిపెట్టేది లేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పన్నులు పెంచారన్నారు. ప్రజల పై పన్నుల భారం వేసి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎవరైనా తప్పు తెలుసుకుంటే బాగుపడతారని, చెప్పింది వినకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. అమ్మ ఒడి అన్నా..నాన్న బుడ్డి పెట్టారని చలోక్తులు విసిరారు. అమ్మ ఒడి కంటే నాన్న బుడ్డి ద్వారా వసూలు చేస్తున్నారని విమర్శించారు. తెదేపా హయాంలో పెట్టిన అన్న క్యాంటిన్లు తీసేశారన్నారు. విదేశీ విద్య, పెళ్లి కానుక వంటి పథకాలన్నీ ఏం చేశారని ప్రశ్నించారు.ఎన్నికల ముందు మద్యపాన నిషేదమన్నారు. మద్యపాన నిషేధ హామీ తుంగలో తొక్కారని, నాసిరకం బ్రాండ్లు తీసుకొచ్చి దండుకుంటున్నారన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు..కనీసం ఇసుక కూడా దొరకడం లేదన్నారు. రాష్ట్రాన్ని పాలించే అర్హత వైకాపాకు లేద ని చంద్రబాబు స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం అవినీతి వల్లే రాష్ట్రం దివాళా తీసిందన్నారు. ముఖ్యమంత్రి పదవులు నాకు కొత్తేమి కాదని, ఎక్కువ సమయం సీఎంగా ఉండే అవకాశమిచ్చారని, కానీ నా ఆవేదన అంతా రాష్ట్రం నాశనమవుతుందని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారన్నారు. గడప గడపకు ప్రభుత్వం అని కార్యక్రమం పెట్టారని, ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో బస్సు యాత్ర మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. సామాజిక న్యాయమని గొప్పలు చెప్పుకుని రాజ్యసభ సీట్లు ఎవరి కిచ్చారో అందరూ చూశారన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, టీడీపీ పుట్టిన 40 ఏళ్లు పూర్తిందని, ఈ సారి మహానాడుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. పార్టీ పుట్టి 40 ఏళ్లయిందని, వ్యవస్థాపకులు ఎన్టీ ఆర్ శత జయంతి కూడా కావడంతో ఈ సారి మహానాడుకు ప్రత్యేకమైందన్నారు. చంద్రబాబును మళ్లీ సీఎం చేసేందుకు ప్రతి కార్యకర్త శపథం చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. టీడీపీ అంటే అధికారం ఉన్నప్పుడే రాజకీయం చేయడం కాదు. అధికారం ఉన్నా లేక పోయినా ప్రజల మధ్య ఉన్న పార్టీ అని పేర్కొన్నారు. గత 40 ఏళ్లలో ఈ మూడేళ్లలో తాము పడిన కష్టం ఎప్పుడూ పడలేదని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జాతీయ స్థాయి నేతల నుంచి కార్యకర్త వరకూ దుర్మార్గమైన ముఖ్యమంత్రి నుంచి ఇబ్బందులు పడ్డారన్నారు. వైసీపీలా టీడీపీ గాలికి పుట్టిన పార్టీ కాదు, ప్రజల నుంచి పుట్టిన పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అసరా చూపించిన పార్టీ అన్నారు. ఈ పార్టీని లేకుండా చేయడం నీకు, నీ తండ్రికీ, తాతకూ సాధ్యం కాదని సీఎం జగన్ను ఉద్దేశించి వాఖ్యానించారు. వైసీపీ పాలనలో భయపడ్డ కార్యకర్తలకు చంద్రబాబు బాదుడే బాదుడు కార్యక్రమంతో ధైర్యమిచ్చారని గుర్తు చేశారు. చంద్రబాబు పర్యటనలకు ఉత్తరాంధ్రకు మించి రాయలసీమలో స్పందన వచ్చిందన్నారు. 160 స్థానాలతో చంద్రబాబు సీఎం అవుతారని అచ్చెన్నాయుడు జోస్యం చెప్పారు. వైసీపీ మంత్రుల బస్సు యాత్రలో అలీబాబా 40 దొంగలున్నారని విమర్శించారు. టీడీ పికి బలహీన వర్గాలు దగ్గరవుతున్నాయనే బస్సు యాత్ర చేపట్టారని ఆరోపించారు.

## నల్లబెల్లం నిల్వ, రవాణా నేరం కాదు.. జప్తు చేయటానికి వీల్లేదు: హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

చేయటం కారణాలతో జప్తు చేయటానికి వీల్లేదన్నారు.అధికారులు స్వాధీనం చేసుకున్న సరకును తిరిగి ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది జోక్యం చేసుకుంటూ నల్లబెల్లం కలిగి ఉన్నా, రవాణా చేసినా జప్తు చేయటానికి వీల్లేదనే వాదనతో ఏకీభవించారు. అయితే పెద్దమొత్తంలో ఆ బెల్లాన్ని ఎక్కడి నుంచి తెచ్చారో వివరించాలని మాత్రమే ఎస్ఈబీ అధికారులు కోరారన్నారు. పిటిషనర్ ఆధారాలు చూపనందునే జప్తు చేశారన్నారు. దీనిపై పిటిషనర్ తరుపు న్యాయవాది స్పందిస్తూ తమకు అవకాశం ఇస్తే అధికారులకు ఆధారాలను సమర్పించేందుకు సిద్ధమే అని ప్రకటించారు. వాదనలు విన్న న్యాయమూర్తి నల్లబెల్లం కలిగి ఉన్నా, రవాణా చేసినా నేరంకాదని అధికారులు జప్తుచేసిన స్టాకును పూచీకత్తుతో విడుదల చేయాలని ఎన్ఈబీని ఆదేశించారు. పూచీకత్తుపై విడుదల ఎన్ఈబీ అధికారులు నమోదు చేసిన కేసు తుది ఫలితానికి లోబడి ఉంటుందని స్పష్టంచేశారు.

# రాజ్యాధికారంలో సరికొత్త అధ్యాయం



సత్తెనపల్లి ప్రజాపాలన: అంబేద్కర్ ఆలోచనలకు, రాజ్యాంగ స్ఫూర్తికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన , బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రాధాన్యత రాజ్యాధికారంలో సరికొత్త అధ్యాయమని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కార్యాలయంలో, ముప్పాళ్ల సాయిబాబా ఆలయ ప్రాంగణంలో వేరువేరుగా ఈ నెల 28 నరసరావుపేట లో జరిగే సామాజిక న్యాయభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూబడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. సామాజిక న్యాయ భేరి పార్టీకి, మన నియోజకవర్గానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమని, కౌన్సిలర్లు ఇన్చార్జిలు నాయకులు క్రియాశీలక కార్యకర్తలు ఐక్యంగా బాధ్యతగా తీసుకొని సామాజిక న్యాయ భేరిని మోగించేందుకు కృషి చేయాలని సూచించారు ఈనెల 26 నుంచి 29వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న 'సామాజిక న్యాయభేరి' బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. విజయవంతానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. చట్టసభల్లో బడుగు, బలహీనవర్గాల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను క్షేత్రస్థాయిలో తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది బడుగు, బలహీనవర్గాల వారున్నారని అన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదన్నారు. వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రంగాల్లో ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పైగా బడుగు, బలహీనవర్గాలకు సీఎం వైఎస్ జగన్ అప్పగించారని తెలిపారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వర్గాల కోసం సీఎం జగన్ తీసుకువచ్చిన సామాజిక విప్లవాన్ని బస్సు యాత్రలో ఆయా వర్గాలకు చెందిన 17 మంది మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు స్వయంగా ప్రజలకు వివరిస్తారని చెప్పారు. కార్యక్రమ విజయవంతానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. భోజన, వసతి వాహనాల ఏర్పాట్లు ఇతర పనులను ప్రణాళికాబద్ధంగా చేయాలని నాయకులకు బాధ్యత లు అప్పగించారు. సత్తెనపల్లి నియోజవర్గం నుంచి అత్యధిక మందిని నర్సారావుపేట బహిరంగ సభకు తరలించేలని ఆయన సూచించారు. ముందుగా గోళ్లపాడు వద్ద న్యాయభేరి కి తరలి వెళ్లే పార్టీ శ్రేణులకు భోజన ఏర్పాట్లకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం రావు, ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ముప్పాళ్ల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, సిరిగిరి గోపాలరావు చిలక జైపాల్, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## మోసగాడు చంద్రబాబు మాటలు నమ్మొద్దు

### శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.మే 27. (ప్రజాపాలన ప్రతినిధి) మాయవ రాటలతో మల్ల మోసపూరితమైన మాటలు చెబుతూ చంద్రబాబు వస్తున్నాడని బాబు మాటలు నమ్మవద్దని నరసరావుపేట శానససభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేట మండలంలోని పమిడిపాడు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో కొలువై ఉన్న అభయ ఆంజనేయ స్వామి వారిని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభను సందర్శించారు. భారీగా విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అప్పులపాలు చేశాడని మోసగాడైన చంద్రబాబు మోసపు మాటలతో మీ ముందుకు వస్తున్నాడు అని అతని మాటలు నమ్మవద్దని అన్నారు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉండేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామాల అభివృద్ధి కట్టుబడి ఉంటుందని ప్రతి గ్రామంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పమిడుపాడు గ్రామ పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

## ఎర్ర కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట 27మే ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో ని, ఎర్రకాలువను పరిశీలించి చెత్త,తూటాకు వగైరా అన్నింటినీ తొలగించి కాలువ ను శుభ్రంగా ఉంచాల ని,ఎల్లప్పుడూ దోమలు మందును పీచికారి చేయించాలనిఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, నియోజక వర్గ శాసనసభ్యులు. సామినేని ఉదయభానుఅధి కా రులను అదేశించి తదనంతరం ఎర్ర కాలువ పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్ర జలు ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు తదిత రులు పాల్గొన్నారు

## స్మశానాన్ని సమాది చేసేశారు



ప్రజాపాలన మచిలీపట్నం ప్రతినిధి: కృష్ణాజిల్లా బందరు మండలం వాడగొయ్య గ్రామంలోని దళితులకు చెందిన స్మశానవాటిక ను రోడ్డు విస్తరణ పేరుతో సమాది చేసేశారు. దశాబ్దాల కాలంగా పాలకులు ఈగ్రామ దళితులను నమ్మించి మోసం చేస్తూనే ఉన్నారు. మానవ మనుగడకు అతిముఖ్యమైన వాటిల్లో ఒకటైనది స్మశాన వాటిక. ముఖ్యంగా దళిత వర్గాలకు చెందిన ప్రజలు తమ పూర్వీకులను స్మరించుకుంటూ వారి సమాదులకు ప్రతి సంవత్సరం సమాదుల పండుగ నాడు సమాదులను అలంకరించి వేడుకగా జరుపుకోవడం ఆనవాయితీ. పూర్తిగా దళితులూ మాత్రమే నివాసం ఉంటున్న వాడగొయ్య గ్రామ ప్రజల అవసరం కొరకు స్మశాన వాటిక కు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారులు, పాలకులు చేతులు దులుపుకున్నారు. 1975 వ సంవత్సరం నాటి సమయంలో ఈగ్రామం ఓటర్ల సంఖ్య 78 కాగా కుటుంబాలు పెరుగుతూ నేడు ఓటర్ల సంఖ్య 550 కి చేరింది. పక్కనే ఉన్న అగ్రవర్ణాల గ్రామం లో కేవలం 425 ఓటర్లకే ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు చేశారు. వాడగొయ్య గ్రామం నేడు ప్రత్యేక పంచాయితిగా ఏర్పడటానికి కావలసిన జనాబా ఉన్నప్పటికీ వీరికి ఆ సౌకర్యం ఏర్పాటు చేయుటలో పాలకుల, అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తుంది. కారణం ప్రస్తుతం ఇప్పుడు ఉన్న పంచాయితీ లోని అగ్రవర్ణాలకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దోచిపెట్టదానికే అనే వాదన వినిపిస్తుంది. దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికి కిలోమీటర్ల దూరం వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నారు అంటే ఈగ్రామంపై అధికారులు, పాలకులు ఎంత వివక్ష చూపుతున్నారో యిట్టె అర్ధం చేసుకోవచ్చు. దళితసంఘాలు, ఆగ్రామంలోని ప్రజల ఆగ్రహం చవిచూడకముందే గతంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మైనార్టీలకు అండగా జగన్ ప్రభుత్వం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట. మే 27. (ప్రజాపాలన ప్రతినిధి)మైనార్టీలకు అండగా జగన్ ప్రభుత్వం ఉందని మైనారిటల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రభుత్వం ముందుంటుందని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని భువన చంద్రా టౌన్ హాల్లో నరసరావుపేట పట్టణ అంజుమన్-ఎ-ఇస్లామియా నూతన కమిటీ మరియు అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకారమహొత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు షేక్ మహమ్మద్ ముస్తఫా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి ఆషాబేగం ఖాజా వలి , ముదిరాజ్ కార్పొరేషన్ డైరక్టర్ స్వామి మాస్టర్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ సుజాత పాల్ .. తదితరులు పాల్గొన్నారులి

## అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 27 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో బలుసుపాడు రోడ్డు జగనన్న కాలనీ లేఅవుట్ నం దు 80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుపరిశీలించారు. ఈ సందర్భంగా అయన మా ట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మునిసిపాటీల్లోనూ ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెం టర్‌ను నిర్మించి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవ లందించేందుకు అందుబాటులోకి తేవాలన్నది ప్రభు త్వ లక్ష్యంఅని. అందుకు అనుగుణంగా అధికారులు ఈ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరుగుతుం దని. కొత్తగా ఒక్కో సెంటర్ భవన నిర్మాణానికి రూ.80 లక్షలు కేటాయించారు అని ఈరోజు అర్బన్ హెల్త్ సెం టర్ స్లాబ్ పనులను పరిశీలించడం జరిగిందని ఇది కొత్తగా నిర్మించే భవనాలలో కార్పొరేట్ స్థాయి సౌక ర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మ రొ క రెండు మూడు నెలల్లో పూర్తి మొత్తంలో అందు బా టులోకి ఈ అర్బన్ హెల్త్ సెంటర్ రాబోతుందని తెలి యజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర, వైసిపి కౌన్సిలర్లు పందుల రోశయ్య ,,మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్సార్ జాతీయ సేవా రత్న పురస్కారాన్ని అందుకోనున్న చారుగుండ్ల కొండ



జగ్గయ్యపేట మే 27 ప్రజా పాలన ప్రతినిధి:మాజీ ము న్సిపల్ కౌన్సిలర్ ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రపంచ ఆర్యవైశ్య మ హాసభ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైశ్య రత్న చారుగుండ్ల వెంకట లక్ష్మీనారాయణ.( కొండా)కు. స్వ ర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సం దర్భముగాతెలంగాణ రాష్ట్ర. హైదరాబాద్. సుందర య్య విజ్ఞాన కేంద్రము నందుమరణము లేని మహనీ యుడుజాతీయ డాక్టర్ వైయస్సార్. సేవ రత్న పుర స్కారముఈనెల29 ఆదివారం అందుకుంటున్న సం దర్భంగా శాసన సభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుఆర్యవైశ్య పెద్దలు. వివిధ రంగాల ప్రము ఖులు హర్షం వ్యక్తం చేస్తూ. ప్రత్యేక అభినందనలు తె లియజేసినారు

## పెట్రోల్, డీజిల్ పై కేంద్రం విధించిన సెస్సులు రద్దు చే యాలని, సిపి ఎం కరపత్రాలు పంపిణీ



నందిగామమే27ప్రజాపాలనప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వ ర్యం లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నా యకులు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కేంద్రం విధిం చిన సెస్సులు రద్దు చేయాలని, ఎక్సైజ్ సుంకం తగ్గిం చాలని, రాష్ట్ర ప్రభుత్వం పన్నులు తగ్గించాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమి టీ సభ్యులు చనుమోలు సైదులు,సిపిఎం మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు స య్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, ఎవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్లో మార్కెటింగ్ ఏడి కిషోర్ బాబు ఆకస్మిక తనిఖీలు



కంచెర్ల మే 27 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలోని రై తు బజార్ లో ఏడి కిషోర్ బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో రైతు బజార్ కి సంబం ధం లేని కొంతమంది వ్యక్తులు కొన్ని స్టాల్స్ లో కూర గాయలు అమ్ము తున్నట్టు గమనించారు. ఏడి రా కతో అప్పటివరకు దుకాణాలు నిర్వహించిన దళారీ లు మాయం అయ్యారు. నాలుగు షాపులు ఏడి సీజ్ చేశారు సీజ్ చేసిన షాపులో కూరగాయలు కిలో 5 రూపాయల చొప్పున అమ్మించారువినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారులు. ఆరోపించారురైతు బజార్ లో ఎదుర్కొంటున్న సమ స్యలను ఏడీ దృష్టికి తీసుకు వచ్చిన రైతులుపద్ధతి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చిన ఏడి

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 28, మే 2022

## సమన్వయమే సహజీవన బాట


గతంలో కూల్చివేతకు గురైన దేవాలయాలను 'పునరుద్ధరించాలని' కోరేవారితో ఎలా వాదించాలి? పాఠశాలలో నేను చర్చల్లో ఆసక్తిగా పాల్గొనేవాణ్ణి. చర్చలో తొలుత నీ ప్రత్యర్థుల అభిప్రాయాలకు అనుకూలమైన వాదనలను నివేదించమని మా నాన్నగారు చెపుతుండేవారు. వారి వాదనలను తిరస్కరించడం లేదా పరిహసించడం కాకుండా, సమర్థించే సూక్ష్మ అంశాలను పేర్కొనాలని ఆయన సూచించేవారు. మరి నా ప్రత్యర్థులు ఎప్పుడూ అంత తెలివైన వాదనలు విన్పించేవారుకాదని నేను అనేవాణ్ణి. అయినా మా నాన్న నాతో ఏకీభవించేవారుకాదు. నీవు నీ ప్రత్యర్థి అభిప్రాయాలను నిష్పాక్షికంగా నివేదించకపోతే నీ అనంగీకారాన్ని ఎవరూ పట్టించుకోరని ఆయన గట్టిగా చెప్పేవారు. ఆయన తన జీవితమంతా 'ఇతరుల' దృక్పథాన్ని సానుభూతితో వివరించి, ఆ తరువాత తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెపుతుండేవారు. మా నాన్నగారు ఇచ్చిన మేధో శిక్షణ స్ఫూర్తితోనే నేను జేఎన్‌యూలో ప్రొఫెసర్ రాజీవ్ భార్గవ రాజకీయ తత్వ శాస్త్ర కోర్సులను తీసుకున్నాను. మా నాన్న తన సహజ జ్ఞానంతో ఇచ్చిన శిక్షణను ప్రొఫెసర్ భార్గవ మరింత శాస్త్రీయంగా ఇచ్చారు. ఒక వాదన నీకు ఇష్టం లేదు గనుక దాన్ని తిరస్కరించడం సమంజసమైన విషయం కాదని, తర్కరహిత వాదనలను తార్కికంగా పరిశీలించవలసిన అవసరముందని ఆయన నేర్పారు. నిజానికి ఇది భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయమని ఆ తరువాత నేను తెలుసుకున్నాను. జ్ఞాన్‌వాపి మసీదు ఘర్షణతో వివాదాస్పద స్థలాలలో తాజాగా తవ్వకాలు ప్రారంభమైన నేపథ్యంలో నేను ఈ విషయాల గురించే ఆలోచిస్తున్నాను. ఏమిటీ ఉన్మాదమని నేను ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్న సందర్భాలలో కీర్తిశేషుడైన మా నాన్నగారి వివేచనాయుత, వివేకశీల వాణి నాకు విన్పించేది: వారి యథార్థ వాదనలను నీవు నిష్పాక్షికంగా పరిగణనలోకి తీసుకున్నావా? కూల్చివేత లేదా అపవిత్రీకరణకు గురైన దేవాలయాలను పునరుద్ధరించాలన్న వాదనను విపులంగా చూద్దాం. గతాన్ని మరచిపోవాలనే వాదన, ఒక సామాజిక సముదాయానికి విలక్షణ అస్తిత్వాన్ని ఇచ్చే చారిత్రక స్మృతులకు అన్యాయం చేస్తుంది. చారిత్రక తప్పులను సరిదిద్దాలన్న భావన ప్రపంచ సమాజాలన్నీ అంగీకరిస్తున్న ఒక సార్వజనీన సూత్రం. ఆదివాసీలు లేదా మూలవాసుల హక్కుల విషయంలో ఈ భావనను ఉపయోగించి వారికి కొంతలో కొంత న్యాయం చేయడం జరుగుతోంది. చారిత్రక అన్యాయం అనేది మన దేశంలో కులాధారిత రిజర్వేషన్లకు ప్రాతిపదికగా ఉన్నదని మరి చెప్పనవసరం లేదు. మరి ఆ వాదనను హిందువులకు జరిగిన చారిత్రక అన్యాయాలకూ ఎందుకు వర్తింపచేయకూడదు? భారత్‌కు విజేతలుగా వచ్చిన ముస్లిం పాలకులు హిందువులకు పలు విధాల అన్యాయం చేశారు. ముఖ్యంగా వారి ప్రార్థనా స్థలాలను కూల్చివేశారు, లేదంటే అపవిత్రీకరించారు. నిస్సహాయులై పోయిన హిందువులు తమకు జరిగిన ఈ అన్యాయాల పట్ల ఆలోచించలేకపోయారు. ఆలోచించినా ఏమీ చేయలేని అసహాయ స్థితి కదా వారిది. మసీదులను నిర్మించేందుకు ధ్వంసం చేసిన దేవాలయాలను పునరుద్ధరించడం ఒక ప్రత్యార్పణ చర్య. జరిగిన తప్పును సరిదిద్దే సత్సంకల్పం. ఇది హిందువుల సాంస్కృతిక ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరిస్తుంది. తద్వారా భారతీయనాగరికత, జాతి పునరుజ్జీవానికి దోహదం చేకూరుతుంది. ప్రత్యర్థి పక్షం వారి వాదనలకు నా యీ సంక్షేపాన్ని మా నాన్న అంగీకరించి ఉండేవారని నేను భావిస్తున్నాను. ఆయన దృక్పథాన్ని అనుసరించి నా 'గౌరవనీయ ప్రత్యర్థుల'తో ఎక్కడ ఏకీభవిస్తున్నానో కూడా వివరిస్తాను. చారిత్రక అన్యాయాలను విస్మరించలేమనే వారి వాదన సహేతుకమే. ముస్లిం పాలకులు హిందూ ఆలయాలను ధ్వంసం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేయడం పూర్తిగా అర్థం చేసుకోదగిన విషయమే. అసలు ఏ సామాజిక సముదాయానికైనా పవిత్రమైన ఒక స్థలాన్ని లేదా కట్టడాన్ని ధ్వంసం చేయడం తప్పు అనడంలో సందేహం లేదు. అందునా రాజకీయ అధికారాన్ని ఉపయోగించుకుని ఉద్దేశపూర్వకంగా అటువంటి విధ్వంసక చర్యకు పాల్పడడం నిస్సహాయ ప్రజలను మరింతగా అవమానపరచడమే. ఇది వారికి తీవ్ర మనస్తాపాన్ని కలిగిస్తుంది. ఆ బాధిత హృదయాలను మరింతగా కలవరపరుస్తుంది. మరి దేవాలయాల పునరుద్ధరణకు అటువంటి పరిస్థితి సరైన సందర్భమవుతుందా? నాలుగు అదనపు పరిస్థితులను కూడా మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరముంది. ధ్వంసమైన దేవాలయాల పునరుద్ధరణ అనేది నేడు మనం సరిదిద్దవలసిన అవసరం ఉన్న ప్రధాన చారిత్రక అన్యాయమై ఉండాలి. ఇది మొదటి షరతు. రెండో షరతు బాధితుడి, అన్యాయం చేసిన వాడి వారసులుగా స్పష్టంగా గుర్తింపబడేవారు వర్తమాన సమాజంలో ఉండి తీరాలి. మూడో షరతుచారిత్రక అన్యాయం వల్ల జరిగిన హాని 'బాధిత' సమాజాన్ని ఇప్పటికీ ప్రతికూలంగా కొనసాగుతూ ఉండి తీరాలి. నాలుగో షరతు ప్రతి పాదిత కార్యాచరణ అంటే ప్రస్తుత సందర్భంలో దేవాలయాల పునరుద్ధరణ అనేది చారిత్రకంగా సంక్రమించిన అన్యాయాన్ని తొలగించి, సమాజం స్మృతిలో ఆ చారిత్రక తప్పుకు తావులేకుండా చేసేందుకు సహాయపడాలి. నిజం చెప్పాలంటే దేవాలయాల పునరుద్ధరణ అనేది ఈ నాలుగు పరీక్షలలోనూ విఫలమయింది. ఎందుకు విఫలమయిందో చూద్దాం. భారతదేశ చరిత్రలో ముస్లిం పాలకులు హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడమనేది ప్రార్థనా స్థలాల విధ్వంసానికి ఏకైక నిదర్శనం కాదు. ఇదొక్కటి మాత్రమే మనం శ్రద్ధచూపవలసిన చారిత్రక అన్యాయం కాదు. యుద్ధాల్లో విజయం సాధించిన హిందూరాజులు హిందూ ఆలయాలను కూల్చివేయడం జరిగింది. అలాగే హిందూరాజులు జైన మత ఆరాధనా మందిరాలు, బౌద్ధ విహారాలు ఎన్నిటినో కూల్చివేశారు. ఈ తరహా విధ్వంసక చర్యలకు దేశచరిత్రలో అనేకానేక ఉదాహరణలు ఉన్నాయి. దేశ విభజన సమయంలో వాఘా సరిహద్దుకు ఈవల ఎన్నో మసీదులను, ఆవల అసంఖ్యాక ఆలయాలను ధ్వంసం చేశారు. 'వివాదాస్పద' మసీదులను కూల్చివేసి, ఆలయాలను పునరుద్ధరించాలనే వాదన కొన్ని సుప్రసిద్ధ హిందూ దేవాలయాలతో సహా పలు ఇతర ఆరాధనా మందిరాలను కూల్చివేయాలనే డిమాండ్‌ను అనివార్యం చేస్తుంది. వర్తమాన హిందూ సమాజం చారిత్రక అన్యాయానికి బాధితురాలని, వర్తమాన ముస్లిం సమాజం ఆ చారిత్రక అన్యాయానికి పాల్పడిన వర్గమనే భావనే పూర్తిగా అసత్యం. ఏమాత్రం సమంజసత్వం లేని వాదన అది. ఎందుకంటే వారసత్వ అనుబంధాలు అనేవి చాలా సంక్లిష్టమైనవి. మధ్యయుగాల భారతదేశంలో మొగల్ పాలకులు చారిత్రక అన్యాయాలకు పాల్పడ్డారని అనుకుందాం. నేటి ముస్లింలను వారి వారసులుగా పరిగణించడంలో తర్కమేమైనా ఉందా? మరి మొగల్ చక్రవర్తులకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం సామాజిక వర్గాల విషయమేమిటి? రాజ్‌పుట్‌లు, ఇతర హిందూ కులీనులు మొగల్ చక్రవర్తులకు పూర్తిగా సహకరించలేదా? ఆ కాలంలో, తమ పూర్వీకులు హిందువులుగా ఉన్న నేటి ముస్లిం సామాజిక సముదాయాల విషయమేమిటి? తమకు జరిగిన చారిత్రక అన్యాయాలకు గాను నేడు ఆ ముస్లింలను శిక్షించాలనడంలో సహేతుకత ఉందా?

# అగ్ర రాజ్యాల భయంకర భ్రమలు




అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. 33 సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. ప్రతి సందర్భంలోనూ ప్రజలు, నాయకులు అంతకు ముందటి దుస్సాహసం ఎంత విషాదభరితంగా, అవమానకరంగా ముగిసిందో మరచిపోయారు! అమెరికా రష్యాల 'అగ్రరాజ్య' అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించాయి. 'వైషమ్యం, స్వార్థపరత్వం, కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్థలు, మాయలతో మారు పేర్లతో చరిత్ర గతిని' మళ్లీ నిర్దేశిస్తున్నాయి. పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకొకతాజా తార్కాణం. 'తామే భువికధినాథులమని' అహంకరించే అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ఆలోచించేలా ఆ దురదృష్టకర ఘటన నన్ను పురిగొల్పింది. నాసొంత జీవిత కాలానికే పరిమితమయితే ఉక్రెయిన్‌పై యుద్ధం అగ్రరాజ్యాల నాలుగో దుస్సాహసం. వియత్నాం, ఇరాక్‌లో అమెరికాబీ అఫ్ఘానిస్తాన్ లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజలను మాటల్లో వర్ణింపశక్యంకాని బాధలకు లోను చేశాయి. దురాక్రమదారుని ప్రతిష్ఠ మంటగలిసింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఆ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యాన్ని మరింతగా విస్తృతం చేసినప్పుడు నేను బాలుడిని. ఆ యుద్ధం ఎలా సాగిందన్న విషయమై జ్ఞాపకాలు పెద్దగా లేనప్పటికీ, ఆ సమరం ఎలా ముగిసిందో నాకు ఇప్పటికీ బాగాగుర్తుంది. 1975 ఏప్రిల్‌లో నేను ఢిల్లీలో కళాశాల విద్యార్థిగా ఉన్నాను. సైగాన్ నుంచి అమెరికా సైనికులు ఎంత అవమానకరంగా నిష్క్రమించారో విపులంగా అభివర్ణించిన బిబిసి వార్తాకథనాలను నేను, నా మిత్రులు ఎనలేని ఆసక్తితో విన్నాం. అమెరికాకు జరిగిన పరాభవానికి తోటి ఆసియా దేశస్థులుగా ఎంతో ఆనందించాం. బంగ్లాదేశ్ సంక్షోభంలో వాషింగ్టన్, పాకిస్థాన్ సైనిక ప్రభుత్వ పక్షం వహించడం పట్ల మా నిరసన కూడా ఆ సంతోషానికి ఎంతైనా కారణమయింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘానిస్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అప్పుడు భారత ప్రధానిగా ఉన్న చరణ్‌సింగ్, మన జాతీయోద్యమ సంప్రదాయాల స్ఫూర్తితో సోవియట్ చర్యను తీవ్రంగా ఖండించారు. 1980 జనవరిలో అధికారానికి తిరిగి వచ్చిన ఇందిరాగాంధీ సోవియట్ యూనియన్‌ను సమర్థించారు. 1986లో నేను ప్రప్రథమంగా అమెరికాకు వెళ్ళాను. అక్కడ నేను బోధిస్తున్న విశ్వవిద్యాలయంలో ఒకసారి అఫ్ఘాన్ ప్రవాస స్వాతంత్ర్య సమరయోధుల సమావేశానికి వెళ్ళాను. తజిక్ యోధుడు అహ్మద్‌షాకు వారు మద్దతుదారులు. 'ఇందిరాగాంధీ మమ్మలను నిరాశ పరిచారు. సోవియట్ దురాక్రమణను ఆమె ఎలా సమర్థించారు? భారత ప్రభుత్వం ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకుంది?' అని ఒక అఫ్ఘాన్ విద్యార్థి నన్ను ప్రశ్నించాడు. నేను సమాధానం ఇవ్వలేకపోయాను. నన్ను ప్రశ్నించిన అఫ్ఘాన్ విద్యార్థి చాలా పొడగరి. నేనీ వ్యాసం రాస్తున్న సమయంలో అతని రూపం నా కళ్ళకు కనిపిస్తోంది, అతని మాటలు నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. అతడి ప్రశ్న సహేతుకమైనది. సోవియట్లకు మద్దతునివ్వడం ద్వారా ఇందిర గొప్ప తప్పిదం చేశారు. సాధ్యమైనంత త్వరిత గతిన ఆ ఆక్రమణ ముగిసేలాగా భారత ప్రభుత్వం కృషి చేసి ఉండవలసింది. భారత్, ఇతర మిత్ర దేశాల మద్దతుతో సమకూరిన భరోసాతోనే అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠ వేసింది. విషాదమేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం అఫ్ఘాన్‌లో సకల జీవన రంగాలను శిథిలం చేసింది. ఆ శిథిలాల నుంచే తాలిబన్ ప్రభవించింది. అంతిమంగా సోవియట్ ఆక్రమణదారులు, వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగా అవమానకరమైన రీతిలో వెనక్కి వెళ్ళిపోయారు. 2001లో అమెరికా తొలుత అఫ్ఘాన్‌పై బాంబు దాడులు చేసి, ఆ తరువాత సైన్యాన్ని పంపింది. అమెరికా చర్య, సోవియట్ యూనియన్ దురాక్రమణ కంటే కించిత్ సమర్థనీయమైనది. ఎందుకంటే న్యూయార్క్‌లో సెప్టెంబర్ 11 ఉగ్రదాడులకు కారణమైన అల్‌కాయిదా గ్రూప్‌నకు కాబూల్ లోని తాలిబన్ ప్రభుత్వం ఆతిథ్యమివ్వడమే కాకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందించింది. 2002 సంవత్సరాంతంలో న్యూయార్క్ టైమ్స్ జర్నలిస్ట్ థామస్ ఫ్రైడ్ మాన్ బెంగలూరుకు వచ్చాడు. ఒక పరస్పర మిత్రుని గృహంలో ఆయనతో సమావేశమయ్యాను. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా చేస్తున్న సన్నాహాలను ఆయన అనేక నిస్సార వాదనలతో సమర్థించారు. సెప్టెంబర్ 11 దాడులలో ఇరాక్ ప్రమేయం లేదని, అంతేకాకుండా అమెరికాకు చాలా దూరంలో ఉన్న ఆ దేశం నుంచి వాషింగ్టన్‌కు ఎలాంటి ముప్పులేదని నేను వాదించాను. వియత్నాంలో అమెరికాకు ఏమి జరిగిందో గుర్తుచేశాను. అయితే తర్కంగానీ, చారిత్రక సాక్ష్యాధారాలు గానీ ఆయనకు పట్టనేలేదు. తమ అనైతిక, న్యాయవిరుద్ధ దురాక్రమణను సమర్థించుకునేందుకు ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్లుప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య. దాని భయానక పర్యవసానాలు ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. ఆ దురాక్రమణతో ఇరాక్ ప్రజలు ఎదుర్కొన్న (మాటల్లో వర్ణించలేని) బాధలు, వ్యథలకుబీ ఆ తరువాత మధ్యప్రాచ్యంలో సంభవించిన అంతర్యుద్ధాలకు థామస్ ఫ్రైడ్ మాన్, డేవిడ్రెమిన్సిక్ లాంటి పాత్రికేయులు, నాటి బ్రిటిష్ ప్రధాని టోనీ బ్లెయిర్ లాంటి వారు బాధ్యులు అని చెప్పక తప్పదు. అలాగే చరిత్రకారులు జాన్ లెవిస్ గడ్డీస్, నియల్ ఫెర్గూసన్ లాంటివారు కూడా బాధ్యులే. ఇరాక్‌ను ఆక్రమించుకోవడం మీకూ, మీ దేశానికే కాకుండా సమస్త ప్రపంచానికి మేలు జరుగుతుందని ప్రోత్సహించడం వల్లే నాటి అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ ఆ దురాక్రమణకు ఆదేశించారు. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి నిష్క్రమించింది. 33 సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను ఆక్రమించింది. ప్రతి సందర్భంలోనూ ప్రజలు, నాయకులు అంతకు ముందటి దుస్సాహసం ఎంత విషాదభరితంగా, అవమానకరంగా ముగిసిందో మరచిపోయారు! కాలం తెచ్చిన మరపు అది. ఆ దురాక్రమణల మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల యోజనాల దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. తేడాలకంటే సాదృశ్యాలే ఎక్కువగా ఉన్నాయి. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో ఆయా అగ్రరాజ్యాల దుస్సాహసాలు అన్నీ నిష్కారణంగా మరొక సార్వభౌమిక దేశంపై జరిగిన దాడులే. వియత్నాంలో, ఆ మాటకు వస్తే ఇరాక్‌లో జోక్యం చేసుకునేందుకు అమెరికాకు ఎలాంటి హక్కు లేదు. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. జాతీయ ఆధిక్యతా భావజాలాలే అమెరికా, రష్యాలను అందుకు పురిగొల్పాయి తమ కంటే చిన్న వైన, సైనికంగా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ భగవదత్త హక్కుగా అగ్ర రాజ్యాలు భావించడం శోచనీయం, గర్హనీయం. ఉక్రెయిన్‌లో యుద్ధం ఎలా పరిణమిస్తుందో ఇప్పుడే ఎవరూ చెప్పలేరు. సాధ్యమైనంత త్వరగా ఆ దేశం నుంచి తన సేనలను రష్యా ఉపసంహరించుకోవాలని ప్రపంచవ్యాప్తంగా శాంతివాదులు అందరూ కోరుతున్నారు. అయితే అది ప్రస్తుతానికి జరగని పని. ఆందోళనకరమైన విషయమేమిటంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన చర్యను సమర్థించుకోవడానికి ఇరాక్ లో అమెరికా తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయించిన చరిత్ర గురించి ప్రస్తావిస్తున్నారు. తద్వారా ఉక్రెయిన్‌లో తామూ అలానే చేసే అవకాశముందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. 'రష్యా విషయంలో తానొక చారిత్రక కర్తవ్యాన్ని నిర్వర్తించవలసి ఉన్నదని ప్రగాఢంగా విశ్వసిస్తున్నందునే పుతిన్ ధైర్యంగా, సాహసోపేతంగా వ్యవహరిస్తున్నారని' లండన్ పత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్' వ్యాఖ్యానించింది. రష్యాను ప్రపంచం గౌరవించాల్సినంతగా గౌరవించడం లేదని పుతిన్ అనుమానిస్తున్నారు. మళ్లీ ప్రపంచ అగ్రరాజ్యంగా వెలుగొందేందుక ునిర్ణయాత్మక కార్యాచరణకు దిగవలసి ఉందని ఆయన భావించారు. ఈ భావనే ఆయన్ని ఉక్రెయిన్ ఆక్రమణకు పురిగొల్పింది. అఫ్ఘానిస్తాన్‌లో సైనిక పరాజయంతో సోవియట్ యూనియన్‌లో సమస్త జీవన రంగాలలో నైతిక పతనం ప్రారంభమయింది. ఈ నైతిక పతనంతోనే సోవియట్ సామ్రాజ్యం తన శక్తిని, ప్రభావాన్ని కోల్పోయిందనే సత్యాన్ని పుతిన్‌కు గుర్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇరాక్‌ను దురాక్రమించడం వల్లే ప్రపంచంలో అమెరికా పలుకుబడి సన్నగిల్లిందనే సత్యాన్ని కూడా పుతిన్‌కు చెప్పవలసి ఉంది. వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఇప్పుడు ఉక్రెయిన్‌లో దురాక్రమణ చర్యల భిన్న కాలాలలో చోటు చేసుకున్నాయి. కనుక అవి వేటికవి ప్రత్యేకమైనవిగా కనిపించవచ్చు కాని భావి చరిత్రకారులు వాటి మధ్య ఒక పరస్పర సంబంధాన్ని తప్పక చూస్తారు. అమెరికా రష్యాల 'అగ్రరాజ్య' అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించాయి.

## వెలుగు పూలు



భగవంతం ఎప్పుడూ మౌనంగాఉండే ఒక ఎలుకకు ఓ రాత్రి ఉన్నట్లుండి ఓ సందేహం కలిగింది. 'ఈ మనుషులు కొండను తవ్వి ఎలుకను పట్టడానికైనా శ్రమిస్తారు కానీ ఎలుకను తవ్వి కొండను పట్టడానికి ఎందుకు ప్రయత్నించరు' అని. ఈ సందేహాన్ని ఎవరు తీరుస్తారా అని కలుగునుండి బయటపడితన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. తలమీద గడియారంలేని మనిషిని వెదికే క్రమంలో కొన్ని సంవత్సరాలు ప్రయాణించి, చివరికి హిమాలయ పర్వత సానువుల్లో ధ్యానంలో ఉన్న ఒక సాధువుని కనుగొంది. ఆయన కళ్లు తెరిచేవరకు అలాగే మోకరిల్లి తర్వాత వినయంగా నమస్కరించి తన సందేహాన్ని వ్యక్తపరిచింది. కొండల్లోకి దిగుతున్న సూర్యుని వెలుతురు తెల్లని ఆయన పొడవాటి గడ్డం మీద బంగారుకాంతిలో మెరుస్తున్న ఆ సాయంత్రపు చివరి సమయంలో... ఎలుక వేసిన ప్రశ్నకు సాధువు ఉలిక్కిపడలేదు కానీ ఆసక్తి పడ్డాడు. 'వ్యర్థ ప్రయత్నానికి సామెతగా కొండను తవ్వి ఎలుకను పట్టాడు అంటారు. కానీ ఎలుకను తవ్వి కొండను పట్టడమేంటీ? ఈ ఎలుక తనను ఆట పట్టించడంలేదు కదా'.. అనుకుంటూ దాని ముఖంలోకి పరిశీలనగా చూసాడు. సూర్యుని చివరికాంతి హిమపర్వతాల్లోకి దిగిపోయాక ఒక్కసారిగా కమ్ముకున్న పరిసరాల నిశ్శబ్దంలో ఆయనకు దాని కళ్ళలో జిజ్ఞాసతో కూడిన వెలుతురేదో కనిపించింది. ఈ రాత్రి ఎలుక చెప్పబోయే కథను వినడానికి తన చుట్టూ ఉన్న పరిసరాలు కూడా ఆసక్తిగా సిద్ధమవుతున్నట్లు అనిపించింది. నిశ్శబ్దంగా వీచిన మంచు తెమ్మెర తన ముఖాన్ని తాకి ముందుకు వెళ్తున్న ఆ సమయంలో ఆయన ఎలుకని అడిగాడు. 'ఎలుకను తవ్వి కొండను పట్టడమేంటీ? అయినా ఎందుకు పట్టాలి?' 'ఎందుకు పట్టాలంటే..' అని ఒక్క నిమిషంపాటు సాధువు తల వెనుక భాగాన దూరంగా పర్వతాల పైభాగంలో చీకటి కమ్ముకోబోతున్న ఆకాశంవైపు చూస్తూ –'మీ పురాతన మానవుడు, మా పురాతన ఎలుక చేసిన ఒక ఆసక్తికరమైన ప్రయాణాన్ని తెలుసుకోవడం కోసం' అంది ఎలుక. అప్పుడే దాని గొంతులోంచి పారవశ్యమేదో బయటికి ప్రవహించడం మొదలుపెట్టింది. 'ప్రయాణమా? అయితే తెలుసుకోవాల్సిందే. కానివ్వు' అని తియ్యగా మూతలు పడుతోన్న కనురెప్పల్ని మూసుకొని, ధ్యానముద్రలో కూర్చొని, దృష్టినంతా ఎలుక పారవశ్యపు

# జగనన్న పాలన అనేక రాష్ట్రాలకు ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా జగనన్న ప్రభుత్వం ముందుకు వెళు తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 57 వ డివిజన్ - 236 వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు ప్రజాదరణతో దిగ్విజయంగా సాగింది. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు దేవీ రాజారమేష్, పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 747 గడపలను సందర్శించి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? లేదా ఆరా తీశారు. చివరి గడప వరకు పథకాలు అందే విధంగా ప్రజలను చైతన్యపరుస్తూ.. అహర్నిశలు వారికి తోడుగా నిలుస్తున్న సచివాలయ వ్యవస్థను ఈ సందర్భంగా అభినందించారు. ఈ ఒక్క సచివాలయ పరిధిలోనే ఇప్పటి వరకు రూ. 3 కోట్ల సంక్షేమాన్ని అందించగలిగామంటే వాలంటీర్ వ్యవస్థతోనే అది సాధ్యపడిందన్నారు. పేదరికాన్ని పాలద్రోలడమే ప్రధాన అజెండాగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. పట్టాలు మంజూరైన లబ్ధిదారులకు క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలపై అవగాహన సదస్సులు నిర్వహిం చాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అలాగే శిథిలావస్థ కు చేరి పెచ్చులూడి పోతున్న ఇళ్లను పునర్మించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న సాయంపై పేదలకు అవగాహన కల్పించాలన్నారు. మంచినీటి సదుపాయానికి సంబంధించి టెండర్లు పూర్తి చేయడం జరిగిందని.. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. అలాగే కొత్తగా విస్తరిస్తున్న కాలనీలకు త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి సకల సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు సామాజిక న్యాయ భేరీ పేరిట ఈ నెల 28న నగరంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని నగర ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఈ(ఇంజనీరింగ్) అరుణ్ కుమార్, ఏఈ(ఎలక్ట్రికల్) అనిల్, ఏఎంహెచ్ఓ రామకోటేశ్వ రరావు, 29వ డివిజన్ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాగవంశ కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ ఆదినారాయణ, నాయకులు భోగాది మురళి, పఠాన్ నజీర్ ఖాన్, ఝాన్సీ రాణి, నెల్లి గోవింద్, చెన్నకేశవరెడ్డి, బాల, భాగ్యలక్ష్మి, గౌస్య బేగం, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఛారలను వెంటనే తగ్గించాలి




నరసరావుపేట.మే 27.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా నరసరావుపేట లో వామపక్ష పార్టీల పిలుపుమేరకు ఈరోజు నరసరావుపేట లో సిపిఐ సిపిఎం పి డి ఎం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ దగ్గర కార్యకర్తలు అధిక ధరలకు అధిక భారాలకు...... వ్యతిరేకంగా రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ ముద్రించిన కరపత్రాన్ని పంపిణీ చేయడం జరిగింది మే 30న నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజల పై పెరిగిన అధిక ధరలు తగ్గించాలని కోరుతూ జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను 500/- 60 రూపాయలు 50 రూపాయలు ఇవ్వాలని రైతుల మోటార్లకువిద్యుత్ మీటర్ లకు వద్దని రాష్ట్రంలో పెంచిన ఆస్తి పన్ను చెత్త పన్ను నీటి పన్ను కరెంట్ చార్జీలు ఆర్టీసీ చార్జీలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శికాసా రాంబాబు సిపిఐ ఏరియా కార్యదర్శి ఉప్పలపాడు రంగయ్య %ఎజూఱ% పట్టణ కార్యదర్శి%ఎ% వెంకట్ సిపిఐ నాయకులు యు రాజ సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు %ఎ% శివ కుమారి, ఇ మస్తాన్ రెడ్డి, కామినేని రామారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్, డి సుభాష్, చంద్రబోస్ సయ్యద్, హుస్సేన్ పి డి ఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి



భీమవరం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. భీమవరం మండలం గుడిపూడి వంతెన వద్ద నుండి యమునాపల్లి శివారు వరకు రూ. 2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులను నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్. అండ్.బి నిధులతో రహదారుల నిర్మాణం, మరియు రహదారుల మరమ్మతు పనులను పూర్తి స్థాయిలో చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి అభివృద్ధి పని ప్రణాళికాబద్ధంగా జరుగుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క రహదారి నిర్మాణాన్ని చేపట్టలేదని కనీసం మరమ్మతులు కూడా చేయలేదని ఆయన గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల పాటు కరోనా ప్రభావం రాష్ట్ర ఖజానాపై తీవ్రంగా పడిందని అయినప్పటికీ కూడా ఒక పక్క ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ స్థానం దక్కించుకున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి నిలిచారని అన్నారు. రానున్న వర్షాకాలం లోపుగా నియోజకవర్గంలో చేపట్టిన రహదారుల పనులు పూర్తవుతాయని ఇందుకు సంబంధించి జరుగుతున్న పనులను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు, పార్టీ నేతలు నల్లం రాంబాబు, ముద్దల కరుణకుమార్, తోట భోగయ్య, పాలపర్తి అర్జున్, రహదారి నిర్మాణ కాంట్రాక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రహదారి భద్రతా ఎజెండా లో యన్. జి. ఓ ల సూచనలు తీసుకోవాలి

**రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ అధ్యక్షుడు బెతు రాంమోహన్ రావు**



గుంటూరు.మే 27.(ప్రజాపాలన ప్రతినిధి) : సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ సూచనలు ప్రకారమే ప్రతి నెలలో ఒక్కసారి వర్చువల్ సమావేశం ఒకసారి సాధారణ సమావేశం జరపాలి అని మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రన్స్పోర్ట్ వారి సూచనలు ప్రకారమేఈరోజు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధ్యక్షుతన జిల్లా రహదారి భద్రతా వర్చువల్ మొదటి సమావేశము జరిగింది. ఈ సమావేశంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రాంతీయ అధ్యక్షులు మరియూ జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు రోడ్డు భద్రత పై కొన్ని సూచనలు అధ్యక్షుల వారికి తెలియజేయటమ్ జరిగింది అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రాంతీయ అధ్యక్షులు బెతు రామమోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఐదు సూచనలు కమిటీ కి సూచించారు. 1.రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ఇంజనీర్, ఎమర్జెన్సీ, మరియూ ఎన్ఫోర్స్మెంట్ పై ఎజెండా తాయారు చేయాలి అని విజ్ఞప్తి. 2.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు చైర్మన్ గా వుండే రాష్ట్రరోడ్డు సేఫ్టీ కౌన్సిల్ కి సూచించడానికి జిల్లా స్థాయి లో యన్. జి. ఓ ల నుండి సూచనలు తీసుకోవాలని 3.రోడ్డు భద్రతా ఫండ్స్ జిల్లా ల వారీగా ఎంత ఉన్నది అని అంశం తదుపరి సమావేశం లో జరిగే ఎజెండా లో పొందుపరచాలి అని. 4.మెంబెర్ ఆఫ్ పార్లమెంట్ లసభ్యులు చైర్మన్ గా ఉండే జిల్లా రహదారి భద్రతా సమావేశం కి సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలిఅని. 5.ఎజెండా తయారు చేసిన పిదప అన్ని అంశాలను చర్చించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వర్చువల్ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న పొత్తూరి, కొవ్వలి




నరసాపురం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహిస్తున్న మహానాడులో పాల్గొనడానికి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ఎత్తున వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒంగోలులోని మహానాడు ప్రాంగణంలో జరిగిన పార్టీ కార్యక్రమాలలో పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు పార్టీ సీనియర్ నేతలతో కలిసి పాల్గొన్నారు.

## వైయస్ పాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నరసాపురం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని నరసాపురం ఏఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు(బాబులు) అన్నారు. శుక్రవారం నర్సాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ ఎంపీపీ మైలాబత్తుల సోనితో కలిసి ఆయన భూమిపూజ చేశారు. పంచాయతీ పరిధిలోని కోలావారిమెరక, పిట్టా వారి హరిజనపేటలకు జలజీవన్ మిషన్ నిధులు రూ. 10 లక్షలతో చేపట్టిన పైపులైను పనులు, పీతానివారిమెరక మండల పరిషత్ పాఠశాల నుండి మేడిదవారిమెరక వరకు రూ. 2.42 కోట్ల నిధులతో నిర్మించనున్న రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. ఆయన కృషితో ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ, వశిష్ఠ వారధి వంటి భారీ ప్రాజెక్టులు నియోజకవర్గానికి మంజూరయ్యాయని అన్నారు. నియోజకవర్గంలోని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకన శ్రీదేవి చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, పార్టీ నాయకులు పప్పుల రామారావు, గ్రంధి జగపతి, పీతాని సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, మేడిది శ్రీను, చవ్వాకుల నాగేశ్వరరావు, యర్రంశెట్టి బ్రదర్స్, పిఆర్ ప్రాజెక్ట్ డిఈ సూర్యకుమార్, ఏఈ బుచ్చేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడి



బాపట్ల జిల్లా ప్రజా పాలన: బాపట్ల ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు వెదుళ్ళపల్లి ,లో సారా స్థావరాలపై వేటు వేసిన, వెదుల్ల పల్లి, ఎస్ ,ఐ,జనార్ధన్ బృందంతో కలిసి నాటు సారా స్థావరాలను వెతికి నాటు సారా కాసే సామాగ్రి నీ అదుపులోకి తీసుకున్నరు. వెదుళ్ళపల్లి సమీపంలో ఎక్కడ ఉన్నా మొత్తం నాటుసారా స్థావరాలపై ,వెతికి నిఘా ఉంచి వేటు వేస్తున్న , వెదుళ్ళపల్లి ఎస్,ఐ. జనార్ధన్.

## నేడు జరగనున్న ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు నిమ్మకూరు చేరుకున్న నందమూరి బాలకృష్ణ



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే 27: నేడు జరగనున్న ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పామర్రు మండలం నిమ్మకూరు చేరుకున్న సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.బాలకృష్ణకు ఘనస్వాగతం పలికిన అభిమానులు.నిమ్మకూరులోని బంధువుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న బాలకృష్ణ.గ్రామస్తులు ,అభిమానులతో ముచ్చటించిన బాలకృష్ణ.ఈ రాత్రికి బంధువుల ఇంట్లో బస చేయనున్న బాలకృష్ణ.రేపు ఉదయం ఏడు గంటలకు నిమ్మకూరులోని ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూజాకార్యక్రమాలు చేయనున్న బాలకృష్ణ. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామం మొత్తం ఎన్టీఆర్ నటించిన ఫ్లెక్సీలతో నింపేసిన అభిమానులు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష




భీమవరం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పాలిటెక్నిక్ ఎంట్రన్సు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. కృష్ణవేణి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పోలీస్, విద్యుత్, వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై ఆమె సమావేశం నిర్వహించారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కొరకు ఈనెల 29 వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకూ జిల్లాలోని 15 పరీక్షా కేంద్రాలలో 5, 722 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మొబైల్ ఫోన్లు, వాచీలు కాలిక్యులేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్షా కేంద్రాలకు అనుమతిలేదని విద్యార్థులు, సిబ్బంది వాటిని పరీక్షాకేంద్రంలోనికి తీసుకురాకూడదని దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు . పరీక్ష కేంద్రాలలోనికి ఉదయం 10 గంటల నుండి అనుమతించడం జరుగుతుందని పరీక్ష పూర్తయిన తర్వాత 1 గంటకు విద్యార్థులను బయటకు పంపించడం జరుగుతుందని అమెతెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మంచినీరు, శానిటేషన్, ఫస్ట్ ఎయిడ్, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లు చేయాలని పరీక్ష సమయానికి ఒక గంట ముందు ఆయా కేంద్రాలకు బస్సులు అందుబాటులో ఉంచాలని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆమె చూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ బేరి బస్సు యాత్ర పరిశీలించిన ఎమ్మెల్యే వంశీ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి మే27:సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాజిక న్యాయం చేస్తూ ఏర్పాటు చేసిన క్యాబినెట్ కూర్పుకు కృతజ్ఞతగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ,ఎస్సి,ఎస్టీ,మైనార్టీ ప్రజాప్రతినిధులు చేపట్టిన "సామాజిక న్యాయ భేరి బస్సు యాత్ర " గన్నవరం నియోజకవర్గం చేరుకోనున్న సందర్భంగా గన్నవరం మూడు బొమ్మల సెంటర్లో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి సభా ఏర్పాట్లు పరిశీలించిన శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ

## వితంరాజుపల్లి లో ఘనంగా వినుకొండ యమ్ పి పి వెంకట్రామి రెడ్డి జన్మదిన వేడుకలు



వినుకొండ మే 27 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ మండలం వితంరాజుపల్లి గ్రామంలో మండల యమ్ పి పి అయినటువంటి పగడాల వెంకటరామి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వితం రాజుపల్లి నుండి మా మనిషి యమ్ పి పి గా రావటం చాలా గర్వాంగా ఉందని గ్రామ పెద్దలు, ప్రజలు అన్నారు. ఇంకా ఇలాంటి పదవులు ఎన్నో అధిరోహించాలని అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, యువకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో మున్సిపల్ కమిషనర్ జయరామ్ చైర్పర్సన్ నాగరత్నమ్మ పర్యటన



నందిగామ మే 27 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక ఎని మిదో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మాడుగుల నాగరత్నమ్మ కమిషనర్ జయరామ్ పర్యటించారు ఈ పర్యటనలో పారిశుధ్యంపై వివరాలుఅడిగితె లుసుకున్నారు దోమల నివారణ మందులు స్ప్రే చే యించడం తదితర విషయాలపై సిబ్బందికి తగు సూ చనలు చేశారు.

## వైసిపి బస్సుయాత్ర జయప్రదం కావాలని, గోలిదంపతుల ప్రత్యేక పూజలు



చీరాల, మే 27, ప్రజాపాలన : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు, సామాజిక న్యాయం చేయగలిగింది ఒక్క ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని, ప్రజలందరికీ వివరంగా తెలియజేసేందుకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, చేపట్టిన సామాజిక న్యాయ బేరి బస్సు యాత్రను, జయప్రదం చేయాలని కోరుతూ, చీరాల మండలం ఈపూరుపాలెం శివాలయంలో, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గోలి. కుమారి, మాజీ ఎంపిటిసి గోలి. ఆనందరావు దంపతుల ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక, ఉద్దేశపూర్వకంగా జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలపై, దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేలా చూడాలని, వైసిపి ఎమ్మెల్సీ పోతుల సునీత సూచనల మేరకు, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే చూడకపోవడం చాలా దారుణమని, కలకాలం ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డి మాత్రమే ఉండాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో వైయస్సార్సీపి స్థానిక నాయకులు దేవరపల్లి రమేష్, ఎం.నాగరాజు, జీ.శ్రీను, టి.రామారావు, టి.రామకోటేశ్వరమ్మ, ఎం.సుదర్శనం, బి. గోపి, జి.సుజాత, డి సుబ్బారావు, బి.రమేష్ తదితరులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబ్బులిచ్చి మీటింగ్‌కు హాజరు




చిలకలూరిపేట::27-మే (ప్రజా పాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలో వీరభద్ర మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలర్ గ్రానైట్ వారు మురికిపూడి గ్రామం లో పర్యావరణ మీటింగ్ అని చెప్పేసి మీటింగ్ ఏర్పాటు చేశారు ఇది రహస్యంగాఊరు చివర నున్న హైస్కూల్లో మీటింగ్ ఏర్పాటు చేస్తే వైసిపి నాయకులు 200 నుంచి 500 రూపాయలు ఆ చుట్టుపక్కల కాలనీ వారిని కూలి కి డబ్బులు ఇస్తామని మీటింగ్ లో హాజరు చేశారు అంతేకాకుండా 33/1 ఏ నుండి43 402 క్యూబిక్ మీటర్లు తవ్వకాలు ప్రారంభిస్తామని ఊర్లో జనాలకి తెలియజేశారు ఈ మీటింగ్ కి హాజరు కావడానికి ప్రజలకు తెలిపింది ఏమనగా హైస్కూల్ నందు తల్లిదండ్రులకు అమ్మ ఒడి కార్యక్రమం కింద అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నారు అని చెప్పి నీకు పథకాలు ఆగిపోతాయని జనాన్ని ఆ మీటింగ్ కి హాజరు పరిచారు ఈ విధంగా మీకు ఏమైనా ఇబ్బంది అని అడిగి వారి చేత దొంగ సంతకాలు సేకరించారు విచిత్రం ఏమిటంటే ఇందులో ఒక్కరు కూడా రైతు లేరు 33 లో ఉన్నటువంటి ఏ రైతు కూడా నోటీసులు ఇవ్వకుండా అధికార బలంతో కడప ఎం పి అవినాష్ రెడ్డి గారి మామగారు కాబట్టి జగన్మోహన్ రెడ్డి గారు గ్రీన్సిగ్నల్ ఇచ్చారు 33 సర్వే నెంబర్లు ఉన్న భూములన్నీ కూడ ఎస్సీ రైతులవి

## పల్నాడు జిల్లా లో చిలకలూరిపేట మండలం
## మురికిపూడి గ్రామం ఎస్సీల భూముల్లో అక్రమ మైనింగ్



చిలకలూరిపేట: 27-మే(ప్రజా పాలన ప్రతినిధి) గ్రామంలో లో లో వీరభద్ర మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రానైట్ క్వారీలు వారు ఎప్పటినుండో గ్రామం మీద కన్ను పడి అ గ్రామాన్ని దోచుకోవాలని రకరకాల పేర్లతో కడప ఎంపీ అవినాష్ రెడ్డి మామ గారైన ప్రతాప రెడ్డి గారు చెరువులు దేవాలయాలు గోపురాలు అని తేడా లేకుండా మైనింగ్ చేసుకోవడానికి ఈ రోజు అర్ధాంతరంగా పర్యావరణం మీటింగ్ అని ఊరి చివర నున్న హైస్కూల్ నందు గ్రామ వైసీపీ నాయకులతో కలిసి సభ ఏర్పాటు చేసి అక్కడకు రైతులు రాకుండా స్కూల్ కు సంబంధించిన పేరెంట్స్ సంతకాల సేకరణ చేసినారు గ్రానైట్ క్వారీలు వల్ల మీకు ఇబ్బంది లేదు కదా అంటూ ఒక చివర ఒక మాట చెప్పి సంతకాల సేకరణ హడావుడిగా చేశారు 82 సర్వేనెంబర్ లో బోటు వీరాంజనేయ స్వామి గుడి ఉంది 33 సర్వేనెంబర్ లో శ్రీ కోటేశ్వర స్వామి పాదాలు పురాతన దేవాలయాలు ఉన్నాయి ఇలాగ పోతే చెరువులు పురాతన దేవాలయాల సంబంధించిన ఆధారాలు కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఈ సియం జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నారని చివరకు దేవుళ్ళను కూడా దోచుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి అని జనాలు వాపోతున్నారు .

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పని చేయాలి : జాయింట్ కలెక్టర్ ‘శ్యాం ప్రసాద్’



నరసరావుపేట, వేం 27( ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు చేరవేసేందుకు అధికారులు అంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని జిల్లా సంయుక్త కలెక్టర్ చాంబర్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ల్యాండ్ సర్వే రికార్డ్స్ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా గా స్పందన, పి ఓ ఎల్ ఆర్, రీ సర్వే, మ్యుటేషన్ రిజెక్టెడ్ కేసులు, చుక్కల భూములు, ఏపీ మీసేవ పోర్టల్, ఓ టి ఎస్ హౌసింగ్ రిజిస్ట్రేషన్ లు, సిసి ఆర్సి కార్డులు, వాటర్ టాక్స్, ఎస్ ఎస్ ఆర్ 2022 వంటి ప్రభుత్వ పథకాలపై రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ ఏడి ఏ లు, తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోల తో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని నిర్దిష్ట కాలపరిమితి లోపు లబ్ధిదారులకు అందించేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సెల్ ను ఆయా శాఖల వారీగా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. త్వరలో ప్రతి గ్రామంలో వారంలో ఒకరోజు అనే కార్యక్రమానికి ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆ గ్రామంలో ఒక రోజంతా ప్రజలు, రైతులతో సమావేశమై వారి నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించి, ఆ వివరాలను అదే గ్రామంలో ప్రజలమధ్యనే అందరికీ తెలియపరిచే లా మళ్లీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించే సిబ్బంది, అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళి, జిల్లా భూ సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ ఏడి నాగ శేఖర్, కలెక్టరేట్ సూపర్నెంట్ పద్మ దేవి, ఈ డి ఎం శ్రీధర్, కలెక్టరేట్లోని వలు విభాగాలకు చెందిన సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 30న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే వామపక్షాల ధర్నా ను జయప్రదం చేయండి




పల్నాడు జిల్లా నరసరావుపేట:మే 27.(ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ధరలను, పన్నుల భారాలను తగ్గించాల్సిందే నని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. శుక్రవారం నాడు మధ్యాహ్నం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఆనాటి కి దేశంలో ఉన్న నిత్యావసర సరుకుల ధరలను వంద రోజుల్లో తగ్గిస్తామని, దేశంలో ఉన్న బ్లాక్ మనీ ని బయటపెడతామని, దేశ ప్రజలందరి ఖాతాలలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతన్న పండించిన పంటలకు ఒకటిన్నర రెట్లు ఆదాయం వచ్చేలా చేస్తామని, ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని, ప్రత్యేక నిధులు కేటాయించి ఢిల్లీని తలదన్నే రాష్ట్ర రాజధాని నిర్మించుటకు నిధులు కేటాయిస్తామని ఇలా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి దేశ ప్రజలపై పిడుగులా అధిక ధరలు పన్నుల భారాలు మోపుతూ, ఆనాటి నుంచి నేటి వరకు ఉన్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లను రెట్టింపు చేసి ప్రజలను దోపిడీ చేసి ఆయిల్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు ఆర్జించి పెడుతూ దేశ ప్రజలను సంక్షోభంలోకి నెట్టి వేశారని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని, మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ప్రత్యేక నిధులకు తిలోదకాలిచ్చి ఇవ్వాల్సిన ప్రాజెక్టులు పరిశ్రమలు ఇవ్వకపోగా రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు కంపెనీలకు అమ్మి వేస్తున్నారని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాల పేరుతో ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల పై పన్నుల భారాలు మోపుతూ విపరీతంగా కరెంటు చార్జీలు పెంచి ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, ఆర్టిసి బస్సు ఛార్జీలు భారీగా పెంచారని రాష్ట్రంలో ఇనుము, ఇసుక, సిమెంటు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని, పేద ప్రజల బ్రతుకు జీవనం భారమైందని ఈ పరిస్థితుల్లో దేశంలోని పది వామపక్ష పార్టీలు పాలక వర్గాల పై సమరశంఖం పూరించి పెరిగిన ధరలు పన్నుల భారాల పై కరపత్రాలు ముద్రించి పెట్రోల్ బంకుల వద్ద, మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద, కరెంటు సబ్స్టేషన్ల వద్ద, ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద ప్రజలందరికీ పంచి ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచి మే నెల 30వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రజల నిరసన ను ధర్నాల రూపంలో ప్రభుత్వానికీ తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది కావున ఈనెల ‘మే 30వ’ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయవలసిందిగా వామపక్ష శ్రేణులకు పల్నాడు జిల్లా ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, నరసరావుపేట పట్టణ సిపిఐ కార్యదర్శి వైదన వెంకట్ లు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ పథకాలు



తాడేపల్లిగూడెం, వేం 27 (ప్రజాపాలన ప్రతినిధి) : భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి జగన్ సంకల్పమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం 32 వ వార్డులో రూ. 50.40 లక్షల అంచనా వ్యయంతో 33 గృహాలను ప్రత్యేకంగా యానాదుల కాలనీ నిర్మాణానికి ఆయన శిలాఫలకం ఆవిష్కరించి, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకోసం రాష్ట్రంలో సుమారు 31 లక్షల గృహాలు మంజూరు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ప్రతి విషయంలో భవిష్యత్తు ఆలోచన చేస్తారని ఇందుకు అనుగుణంగానే కార్యాచరణ రూపొందించుకుని పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణ శివారున నివసిస్తున్న యానాదులకు సొంత ఇల్లు ఎన్నోఏళ్ల కలని అది నేడు సాకారం కానున్నదని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రతిపక్షం అడుగడుగున కేసులు వేసి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతిపక్షం విఘాతంగా మారిందని గతంలో చేపట్టిన శాశ్వత డ్రైన్ నిర్మాణం ముందుకు సాగకుండా అడ్డుపడిందని డ్రైన్ నిర్మాణం పూర్తయ్యి కాలుష్యం, దోమలు, మురుగు పోతే తనకు ఎక్కడ మంచి పేరు వచ్చేస్తుందో అనేదే వారి బాధని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరిగేలా మంచి పరిపాలనతో ముందుకు వెళ్తున్నామని నేడు చేపట్టిన యానాదుల కాలనీ నిర్మాణం ఐదు, అరు నెలలలో పూర్తిచేసి గృహ ప్రవేశంకు సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం తాడేపల్లి రూరల్ గ్రామంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం కింద భూములు రీ సర్వే కార్యక్రమాన్ని డ్రోన్ ఎగరవేసి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ సంచలన నిర్ణయాలు తీసుకుంటారని రీసర్వే అనేది 30 సంవత్సరాలకు ఒకసారి చేయాల్సి ఉండగా ఏ ప్రభుత్వం సాహసం చేయలేదని ఇప్పుడు మన ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయంతో 100 సంవత్సరాల తరువాత రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. సచివాలయం ఏర్పాటు చేసి ప్రతి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంటును ఏర్పాటు చేయడం జరిగిందని వారికి భూముల సర్వేపై శిక్షణ ఇచ్చి సర్వేకు వినియోగించడం ముఖ్యమంత్రి ముందుచూపుకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే నిర్ణీత సమయంలో పూర్తిచేసి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సర్వేయర్ కె. జాషువా, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.వి.రామరాజు, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, తహసీల్దార్ అప్పారావు, ఎంపీడీవో ఏడుకొండలు, పార్టీ నేతలు కర్రి భాస్కరరావు, బొడ్డు సాయి వెంకటేశ్వరరావు, నీలం భూషణం, హౌసింగ్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బస్సు యాత్ర జయప్రదంకై పిలుపునిచ్చిన అంబటి రాంబాబు



రాజు పాలెం ప్రజాపాలన :రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అన్ని ప్రధాన సామాజిక వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, సామాజిక సమన్యాయం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 28 వ తేదీన నరసరావుపేట లో జరిగే సామాజిక న్యాయభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి అంబటి ముఖ్యఅతిథిగా విచ్చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్గంలోనూ, నామినేటెడ్ పదవులలోనూ బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పైగా సీఎం వైఎస్ జగన్ అప్పగించారని తెలిపారు. సామాజిక న్యాయ భేరి పార్టీకి, మన నియోజకవర్గానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమని నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ఐక్యంగా బాధ్యతగా తీసుకొని సామాజిక న్యాయ భేరిని మోగించేందుకు కృషి చేయాలని సూచించారు ‘సామాజిక న్యాయభేరి’ బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. విజయవంతానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పనితీరును క్షేత్రస్థాయిలో తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది బడుగు, బలహీనవర్గాల వారున్నారని అన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదన్నారు. భోజన, వసతి వాహనాల ఏర్పాట్లు ఇతర పనులను ప్రణాళికాబద్ధంగా చేయాలని నాయకులకు బాధ్యత లు అప్పగించారు. సత్తెనపల్లి నియోజవర్గం నుంచి అత్యధిక మందిని నర్సారావుపేట బహిరంగ సభకు తరలించేలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి మర్రి సుబ్బారెడ్డి , బాసు లింగారెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద నివారణ చర్యలు పటిష్టపర్చాలి

మచిలీపట్నం కలెక్టరేట్ మే 27 ప్రజాపాలన :జిల్లాలో రోడ్డు ప్రమాద నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన రవాణా, పోలీస్, నేషనల్ హైవే, హెల్త్, రెవిన్యూ అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశంలో రోడ్డు ప్రమాద నివారణకు సంబంధించిన పలు అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించే రోడ్డు ప్రమాదాలనివారణకు అన్ని



శాఖలు సమన్వయంతో పని చేయలన్నారు. జిల్లా వ్యాప్తంగా 68 బ్లాక్ స్పాట్స్ (అత్యంత ప్రమాదకర స్థలాలు) ఉన్నాయని, అటువంటి చోట్ల వాహన చోదకులను హెచ్చరించే విధంగా సైన్బోర్డులు, వేగనియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటురోడ్లపై మార్కింగ్ లు, మలుపు సూచికలు ఏర్పాటు చేయాలని ఆర్ అంబ్బి, నేషనల్ హైవేఅధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు, రోడ్ సేఫ్టీ పై అవగాహన బోర్డులను ఏర్పాటు చేయలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలునడిపేవారిని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇటీవల మోపిదేవి మండలం, కాసానగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం పునరావృతం కాకుండా వాహన చోదకులకు డ్రంక్అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపుల ఉండే ఇబ్బందికర ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, మచిలీపట్నం నగరంలోరోడ్లపై సంచరించే పశువులను తొలగించే విధంగా పశు యజమానులకు ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ కమీషనర్ను ఆయన ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులనుఆసుపత్రులకు చేర్చే వారికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నగదు బహుమతి ప్రోత్సహకంగా సహాయం చేసిన వారికి "గుడ్ సమరిటన్ పథకం" ద్వారా రూ. 5 వేలు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అడిషినల్ ఎస్పి ఎని. రామాంజనేయులు, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిటివో వి. సీతావతిరావు, కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలి

### పెట్రో బంకు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష పార్టీలు



చిలకలూరిపేట: 27-మే(ప్రజా పాలన ప్రతినిధి) పెరిగిన నిత్యావసరాల ధరలు, పెట్రో,గ్యాస్, పెంచిన పన్నులు తగ్గించాలని వామ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ నెల 30వ తేదీన పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పెట్రో బంకుల వద్ద నిరసన కార్యక్రమం, సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, వైసీపీ తాము అధికారంలోకి వస్తే ధరలను నియంత్రిస్తామని ప్రజల వద్దకు వచ్చి వాగ్దానం చేశాయన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన వాగ్దానాలు గాలికొదిలేసి ధరలను నియంత్రించటంలో విఫలం చెందాయన్నారు. మోదీ పాలనలో ఉద్యోగాలు పోయాయని, నిరుద్యోగం పెరిగిందని ఆరోపిం చారు. వామపక్షాల ఉద్యమ తాకిడిని తట్టుకోలేక భాజపా ప్రభుత్వం ఇటీవల పెట్రో ధరలు తగ్గించిందన్నారు. మరిన్ని ఉద్యమాలతో భాజపాను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 30న పల్నాడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో మహిళలు, యువకులు, విద్యార్థులు, యువకులు, పార్టీలకతీతంగా నాయకులు, కులమతాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, సీపీఎం డివిజన్ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు,, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు నాయుడు శివకుమార్, లలిత కుమారి, సాతులూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో ఎలక్ట్రానిక్ పరామర్శ

గుంటూరు మే 27, :రాష్ట్ర ప్రజలందరి సౌకర్యార్థం గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్(ఎయిమ్స్) ఆస్పత్రి మొబైల్ యాప్ ద్వారా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. 'ఈ?పరామర్శ' యాప్ను ఉపయోగించి.. ప్రజలు తమకు అవసరమైన వైద్య సేవలను ఇక సులభంగా పొందవచ్చు. నేరుగా ఆస్పత్రికి వచ్చి చికిత్స తీసుకునే వారితో పాటు టెలిమెడిసన్ ద్వారా వైద్య సేవలు అవసరమైనవారికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆస్పత్రి అధికారులు చెప్పారు. దీనివల్ల రోగులకు సమయంతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని చెప్పారు. మొబైల్ ఫోన్లోని గూగుల్ ప్లేస్టోర్ నుంచి 'ఎయిమ్స్ మంగళగిరి ఈ?పరామర్శ' యాప్ను డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఫోన్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి.. రోగి తన వివరాలు నమోదు చేసుకోవచ్చు. అందులోని టెలికన్సెల్టెన్సీ ద్వారా జనరల్ మెడిసన్, దంత, నేత్ర, ఎముకల వైద్యంతో పాటు 12 రకాల వైద్య సేవలను పొందవచ్చు. అవసరమైన విభాగంలో వివరాలు నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు, శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు వైద్యులు అందుబాటులోకి వచ్చి చికిత్సకు సంబంధించిన సలహాలిస్తారు. నేరుగా ఎయిమ్స్కు వెళ్లి ఓపీలో రూ. 10 చెల్లించి చికిత్స తీసుకున్న వారు.. తమ రిపోర్టులను యాప్లో తెలుసుకునే అవకాశముంది. యాప్ ద్వారానే రోగులు తమ ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు వివరించవచ్చు.

## సీపీఎస్ పై యూ టర్న్

విజయవాడ, మే 27, :మాట ఇవ్వడం..మాట తప్పడం జగన్ సర్కార్ కు ఈ మూడేళ్లలో ఒక అలవాటుగా మారిపోయింది. తాజాగా మాట తప్పిన జాబితాలోకి సీపీఎస్ రద్దు వచ్చి చేరింది. సీపీఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికలకు ముందు జగన్ హామీ ఇచ్చేశారు. జగన్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ హీమిని నమ్మిన ఉద్యోగులూ ఒక కారణమే. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచీ ఈ హామీ నుంచి వెనక్కు మళ్లడంపైనే దృష్టి పెట్టారని చెప్పాలి. పీఆర్సీ కోసం ఉద్యోగులు ఉద్యమించిన సందర్భంగా సీపీఎస్ రద్దు అంశాన్ని కూడా వారి డిమాండ్ల జాబితాలో చేర్చారు. అప్పటి నుంచి ప్రభుత్వం ఈ విషయాన్ని నీరుగార్చడం ఎలా అన్నదానిపై చాతనైనన్ని కసరత్తులు చేసింది. ప్రభుత్వ సలహాదారు సజ్జల చేత జగన్ అనుభవ రాహిత్యంతో ఈ హామీ ఇచ్చారని కూడా చెప్పించింది. అయితే సీపీఎస్ రద్దు సాధ్యమేననీ, దాని వల్ల ప్రభుత్వంపై ఎటువంటి అదనపు భారం పడదనీ సీపీఎస్ ఉద్యోగులు హేతుబద్ధంగా లెక్కలతో సహా వివరించడంతో అప్పటికి మిన్నకున్న జగన్ సర్కార్ తాజాగా సీపీఎస్ రద్దు సాధ్యం కాదని తేల్చేసింది. అధికారంలోకి వచ్చిన వారం రోజులలోగా సీపీఎస్ రద్దు చేస్తామన్న జగన్ మాట తప్పి మడమ తిప్పడమే కాదు ఏకంగా యూటర్న్ తీసుకున్నారు. సీపీఎస్ ఉద్యోగ సంఘాలతో తాజాగా జరిపిన చర్చలలో పాత పింఛన్ విధానం అమలు సాధ్యం కాదని మంత్రుల కమిటీ కుండ బద్దలు కొట్టేసింది. అంతే కాకుండా గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని మరచిపోయి.. సీపీఎస్ విధానం అమలుకు సహకరించాలని కోరింది. అలాగే స్టాక్ మార్కెట్ లో పెట్టిన సొమ్ములు వెనక్కు వచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల ఉద్యోగులకు చావు కబురు చల్లగా చెప్పేశారు. అయితే ఉద్యోగులు ఇందుకు ససేమిరా అన్నారు. ప్రభుత్వం అత్త సొమ్ము అల్లుడు ధారపోసినట్లు వ్యవహరిస్తోందని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం స్టాక్ మార్కెట్లో పెట్టిన సొమ్ము ప్రభుత్వ సొమ్మేం కాదని, అది ఉద్యోగుల కష్టార్జితమనీ తేల్చి చెప్పారు. ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలకు తామెందుకు నష్టపోవాలని నిలదీశారు. ప్రభుత్వ చిత్తశుద్ధి లేమి కారణంగానే సీపీఎస్ రద్దుకు తిలోదకాలిచ్చేసిందని రాజకీయ వర్గాలు సైతం విశ్లేషిస్తున్నాయి. సీపీఎస్ రద్దు చేసి చూపిన రాష్ట్రాలను చూపిస్తూ, ఆ రాష్ట్రాలు చేయగలిగినప్పుడు ఏపీ ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులను దగా చేయడమే జగన్ సర్కార్ లక్ష్యంగా కనిపిస్తోందని పరిశీలకులు అంటున్నారు.

## వెల్దుర్తిలో గుప్త నిధుల తవ్వకాల కలకలం..

వెల్దుర్తి, : మండల కేంద్రమైన వెల్దుర్తిలో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. ఎన్నో ఏళ్ళ నుండి ఉన్న ప్రాచీన కట్టడాలు తొలగించి గుప్తనిధుల తవ్వకాలు చేపట్టడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వివెల్దుర్తి పట్టణ శివారు స్మశాన వాటిక పక్కన, వ్యవసాయ పొలాల్లో ఉన్న కాశన్న గోరిగా పిలువబడే చారిత్రక కట్టడం ఉంది. ఈ కట్టడం కాకతీయుల పాలనలో కట్టిన కట్టడంగా పట్టణ ప్రజలు చెప్పుకుంటారు. అలాంటి కట్టడాన్ని గుర్తు తెలియని వ్యక్తులు రెండు రోజుల క్రితం గుప్త నిధుల కోసం ప్రత్యేక పూజలు చేపట్టి పూర్తిగా తొలగించడంతో పాటు పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టడంతో పెద్దగా గొయ్యి ఏర్పడింది. కట్టడానికి ఉన్న పెద్ద పెద్ద రాతి కడ్డీలకు పూజలు చేసి కట్టిన తాళ్లు ఉండడం క్షుద్ర పూజలు లేదా గుప్త నిధుల కోసం చేసిన తవ్వకాలుగా ప్రజలు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి ఆంజనేయులు, ఈవో బలరాంరెడ్డిలు ఘటన స్థలాన్ని పరిశీలించి తహశీల్దార్ సురేష్కుమార్, వెల్దుర్తి పోలీసులకు సమాచారం అందించారు. కట్టడం తొలగించడంపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఆరోగ్య కేంద్రముల వారి సమీక్ష సమావేశం




మచిలీపట్నం టౌన్ మే 27 ప్రజాపాలన :కృష్ణాజిల్లా మచిలీపట్నం వైద్య ఆరోగ్యశాఖ వారికార్యాలయం లో ప్రతినెల ఆరోగ్య ప్రగతి నివేదికలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల వారి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జి గీతాబాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారిణి సమీక్ష నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖది కారిణి మాట్లాడుతూ పి. హెల్ప్ లో పనిచేయుచున్న సిబ్బంది పనివారు మెరుగు పరుచుకోవాలి సమయ పాలన పాటించాలి. బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలి. ముఖచిత్ర హజరు తప్పనిసరిగా నమోదు చేయాలి. కోవిడ్ వ్యాక్సినేషన్ ఆరోగ్య సిబ్బంది, 60ం వయస్సు దాటినవారు. ప్రికషనరీ డోస్ త్వరితగతిన పూర్తి చేయాలి. దోమల నివారణ యాప్ గురించి. జ్వరాలను సర్వే ద్వారా గుర్తించటంఅసంక్రిత వ్యాధులను స్క్రిన్కింగ్ చేయటం,గర్భిణీ స్త్రీలలో రక్తం యొక్క శాతమును పరీక్షించి తద్వార చర్యలు తీసుకోవటం, ఆర్. సిహెచ్, ఆన్మోల్ యాప్ 100% చేయాలి. ప్రాథమిక ఆరోగ కేంద్రాలలో ప్రసవాలు తప్పని సరిగా చేయాలి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడ నిర్వహించాలి. మాతృమరణాలు, దిపమరణాలు తగ్గించి జిల్లా ప్రగతిని మొదటి స్థానంలో తీసుకురావటం. ఈ మీటింగ్ లో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణిదా? ఎస్. శర్మిష్ఠ, జిల్లా ప్రోగామ్ ఆఫీసర్ డా? సుదర్శన బాబు, జిల్లా క్షయ నివారణ అధికారిణి డాఎం విజయభారతి, రాష్ట్రీయ బాల స్వాస్థకార్యక్రమం ప్రోగామ్ ఆఫీసర్ డా? గోపాలకృష్ణ,బ్ డి.పి.ఓ- సిహెచ్. వాసుదేవ డి.పి హెడ్-ఎన్-దీవినమ్మ, డిప్యూటీ డెమోకె. పద్మ, హెల్త్ ఎడ్యూకేటర్వి. రాధ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా చైర్పర్సన్ ఉప్పల హారిక

### జడ్పీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు



మచిలీపట్నం టౌన్ వే 27 ప్రజాపాలన:మచిలీపట్నం శుక్రవారం ఉదయం ఆమె 31 మంది ఆఫీస్ సబార్డినేట్ లకు ఉద్యోగులకు రికార్డ్ అసిస్టెంట్ ల్యాబ్ అసిస్టెంట్ లైబ్రేరి అసిస్టెంట్లు గా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను వారికి అందజేశారు ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆఫీస్ సబార్డినేట్ గా నిర్వహించిన బాధ్యతలు వేరని ఫైల్స్ నిర్వహణా విధానాన్ని నేర్చుకొని ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ విధినిర్వహణలో అంకితభావం ప్రదర్శించాలని అన్నారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సంక్షేమ పథకాలను చేరవేస్తూ ప్రభుత్వపాలనలో భాగస్వామ్యం కావాలని కోరారు పని నేర్చుకోవాలని తపనతో పని పట్ల జ్ఞానాన్ని పెంచుకుంటూ భవిష్యత్ లో మరిన్ని పదవులు పొందాలని ఆమె ఆకాంక్షించారు.

## కోనసీమలో అల్లర్లకు అంచనా వేయకపోవడం కారణం ప్రభుత్వమే: సిపిఎం, ఏ బి పి ఎస్ నాయకులు.



చిలకలూరిపేట: 27-మే (ప్రజ్ఞా పాలన ప్రతినిధి) కోనసీమ జిల్లా పేరును అంబేద్కర్ జి ల్లాగా మార్చటాన్ని స్వాగతిస్తున్నామని కె.వి.పి.ఎస్.డివిజన్ అధ్యక్షులు సాతు లూరి బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పండరీపురములోని సి.పి.ఎం.కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంబెడ్కర్ దళితులకు మాత్రమే నాయకులు కాదని దేశానికి, ప్రపించానికి మంచి సందే శమిచిన వ్యక్తి అన్నారు. దాని మీద కొ ద్ది రోజుల క్రితం అమలాపురంలో జరిగి న అలర్లు చాలా బాధాకరం అన్నారు. అంబేద్కర్ మన భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ నాయకుడు అని కాబట్టి ఆయన పేరు పెడితే చాలా మంచిదే నన్నారు. కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆర్ఎస్ఎస్, బిజెపి కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీనికి ప్రభుత్వం కొంత కారణం మన్నారు. ముందస్తు జాగ్రత్త లు తీసుకుంటే ఇలా జరిగి ఉండేది కాద న్నారు. అక్కడ శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఇప్పటికి అయిన ఈఘటనలకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఎం.పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు,పట్టణ రిక్షా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.కోటా నాయక్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి గారు డబ్బా కొట్టి మరీ సెల్ఫ్

కాకినాడ, మే 27, :సీదిరి అప్పలరాజు. కాకినాడ జిల్లా ఇంఛార్జి మంత్రి. ఇంఛార్జ్ మినిస్టర్గా బాధ్యతలు చేపట్టాక.. జిల్లా సమావేశాలలో ఆయన తీరు ప్రశ్నగా మారింది. అధికారులను ఇరుకున పెడదామని ఆయన చేస్తున్న ప్రయత్నాలు చర్చగా మారుతున్నాయి. తాను స్పెషల్గా కనిపించాలనో ఏమో ప్రతి చిన్న విషయానికీ గంటల తరబడి సుదీర్ఘ ప్రసంగాలు చేస్తున్నారట. ఎవరైనా అధికారులు మంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పబోతుంటే.. ఐ నో ఎవ్రీథింగ్.. ప్లీజ్ సిట్ డౌన్.. అని ఇంగ్లీష్లో ఏకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నట్టు చెవులు కొరుక్కుంటున్నారు. జవాబు చెప్పేందుకు కుర్చీలో నుంచి పైకిలేచిన ఆఫీసర్లు చిన్న బుచ్చుకుంటున్నారట. అడగడం ఎందుకు.. చెప్పేవరకు ఆగకుండా ఈ వన్మ్యాన్ షో ఏంటని బయటకొచ్చాక సెటైర్లు పేలుతున్నాయట. చివరకు అమాత్యులవారు చెప్పింది తప్పు అని తెలిశాక నాలుక కరుచుకుంటున్నారట. పైగా తన దగ్గర మిస్టేక్స్ జరగబోవని.. తాను ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ని అని చరిత్ర తవ్వుకు వస్తున్నారట. అక్కడితే ఆగితే బాగోదని అనుకుంటున్నారో ఏమో.. తాను గోల్డ్ మెడల్ కూడా తీసుకున్నానని.. మీకు కుడా తెలిసే ఉంటుందని సమావేశంలో ఉన్నవారిని ఇన్వాల్వ్ చేస్తున్నారట అప్పలరాజు. కాకినాడ గురించి తనకంతా తెలుసని.. ఇక్కడే చదువుకున్నానని హితబోధ చేస్తున్నారట మంత్రి అప్పలరాజు. జిల్లాలో క్రమశిక్షణ తప్పడం వల్లే.. జూనియర్ను అయినా తనకు సీఎం ఇక్కడ బాధ్యతలు అప్పగించారని గొప్పలకు పోతున్నారట. అయితే ప్రతి సమావేశంలోనూ ఈ సెల్ఫ్డబ్బా ఏంటి మహాప్రభో అని లబోదిబో మంటున్నారట అధికారులు. జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధుల్లో ఎక్కువమంది అప్పలరాజు కంటే రాజకీయాల్లో సీనియర్లే. ఒకరిద్దరు తప్ప అంతా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. వాళ్లను కూడా మంత్రి లైట్ తీసుకుంటున్నారట. కొన్నిసార్లు సీనియర్లను ఏకవచనంతో పిలుస్తూ కామెడీ చేయాలని చూస్తున్నారట. దీంతో ఆ ప్రజాప్రతినిధులకు చిర్రెత్తికొస్తోందట. ఇక్కడ ఇంకో గమ్మత్తు ఉంది. జిల్లాలో ప్రజాప్రతినిధులు స్కూల్ టీచర్లయితే.. తాను డీఈవో లాంటి వాడినని.. ఎప్పుడైనా ఎవరినైనా ఏదైనా అడిగే హక్కు తనకు ఉందని తనస్థాయి గురించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారట మంత్రి అప్పలరాజు. దీంతో ఇంఛార్జ మంత్రులుగా గతంలో చాలామందిని చూశామని.. కానీ ఇదెక్కడి గోల అని లోలోన మథన పడుతున్నారట. ఈ విషయాన్ని పైకి చెబితే ఒక తంటా.. చెప్పకపోతే మరో తంటాలా తయారైందని తమలో తామే సర్ది చెప్పుకుంటున్నారట. అప్పలరాజు మాత్రం రొటీన్గా తన స్టైల్లో తాను వెళ్తూ ఎస్టాబలీష్ కావడానికి అన్ని ప్రయత్నాలు చేయడం విశేషం. కొన్నిసార్లు కిందపడ్డా తనదే పైచెయ్యి అన్నట్టుగా మంత్రి తీరు ఉంటోందట. ప్రతి విషయంలోనూ శ్రీకాకుళంజిల్లాతో పోల్చుతూ.. అక్కడ అంతా అభివృద్ధి జరిగిందంటే తాను కూడా కారణమని చెబుతున్నారట మంత్రిగారు. కాకినాడ జిల్లాలో అంతా దానిని ఫాలోకావాలని సూచిస్తున్నట్టు సమాచారం. ఇక్కడ కూడా అదే ఫార్ములా వర్కవుట్ చేస్తానని నొక్కి వక్కాణిస్తున్నారట అప్పలరాజు. మొత్తానికి అప్పలరాజు ఏదో చేయబోయి. మరేదో చెప్తూ అడ్డంగా బుక్కైపోతున్నారు. అయినప్పటికీ తాను పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా ముందుకెళ్తున్నారు అమాత్యులవారు. మరి.. ఈ విషయంలో ఇబ్బంది పడుతున్న జిల్లా ప్రజాప్రతినిధుల్లో ఎవరైనా ధైర్యం చేసి.. అప్పలరాజుకు చెబుతారో లేక పార్టీ పెద్దలతో చెప్పిస్తారో అని పార్టీ నేతలతోపాటు.. అధికారులు గట్టిగానే చెవులు కొరుక్కుంటున్నారు.

## గ్రామస్థుడు కోరిన 24 గంటల్లో రోడ్డు మంజూరు చేయించిన ఎంపీ బాలశౌరి!



పామర్రు టౌన్ మే 27 ప్రజాపాలన :కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం, పెదపారుపూడి మండలం పాములపాడు గ్రామమందు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒక అరుదైన సంఘట చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు స్థానిక శాసనసభ్యులు శ్రీ కైలే అనిల్ కుమార్ గారితో కలిసి పాములపాడు గ్రామంలోని ప్రతి గడపకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను గూర్చి వివరిస్తున్న సమయంలో ఎంపీ బాలశౌరి గారికి ఆ గ్రామస్థుడు మా గ్రామానికి రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని తన గోడు వెళ్లబుచ్చుకున్నాడు. తక్షణమే స్పందించిన పార్లమెంట్ సభ్యులు బాలశౌరి గారు 24 గంటలలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 5 లక్షలతో రోడ్డును నిర్మించేందుకు నిధులను మంజూరు చేయించి ఔరా అనిపించారు. ఇంత తక్కువ సమయంలో సమస్యకు స్పందించి తమకు రోడ్డును మంజూరు చేయించినందుకు పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి కి మరియు స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కి గ్రామస్థులు ధన్యవాదాలు తెలియచేసారు.




# కొత్త పెళ్లికూతుర్ని హాలీవుడ్ పరుగులెట్టిస్తుందే!



బాలీవుడ్ యంగ్ బ్యూటీ అలియాభట్ కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతుంది. ఇటీవలే బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు ఖాతాలో వేసుకుంది. 'గంగూబాయి' గా బాలీవుడ్ బాక్సాఫీస్ నే షేక్ చేసింది. గంగూబాయి కతియావాడి సక్సెస్ తో అమ్మడి ఇమేజ్ రెట్టింపు అయింది. ఆ వెంటనే ఆర్ ఆర్ ఆర్ తో మరో బ్లాక్ బస్టర్ అందుకుంది.సీతమ్మ పాత్రతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. అటుపై చెలికాడు రణబీర్ కపూర్ ని పెళ్లాడి ఓ ఇంటిదైపోయింది. ఆ వెంటనే హాలీవుడ్ చిత్రం హార్ట్ ఆఫ్ స్టోన్ లో ఛాన్స్...సినిమా ప్రారంభం అవ్వడం..అలియా అమెరికా ఫ్లైట్ఎక్కి వెళ్లిపోవడం అంతా చకచకా జరిగిపోయాయి. ఆ సినిమా సెట్స్ కి వెళ్లే ముందు తన ఎగ్జైట్ మెంట్ ని ట్విటర్ వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది.ఇందులో హాలీవుడ్ దిగ్గజాలు గాల్ గోడాట్..మజామీ డోర్న్ వంటి వారితో కలిసి తొలిసారి తెరను పంచుకుంటుంది. అయితే ఇందులో అలియా పాత్ర ఎలా ఉంటుందన్నది ఇంతవరకూ ఎక్కడా లీక్ కాలేదు. హార్ట్ ఆఫ్ స్టోన్ లో భాగమైన మాట తప్ప అలియా పాత్ర స్వరూపం ఎలాంటిదన్నది మచ్చుకు కూడా బయటకు రాలేదు.తాజాగా హాలీవుడ్ లీక్స్ ప్రకారం ఈ స్పై థ్రిల్లర్ లో అలియా మాయా సింగ్ అనే ఇండో-అమెరికన్ ఇంటిలిజెంట్ ఏజెంట్ పాత్ర లో కనిపిస్తుందని చెబుతున్నాయి. ఆ పాత్ర పవర్ ఫుల్ గా ఉంటుందని...ఏజెంట్ గా మాయా సింగ్ పోరాటాలు..నిర్ణయాలు ఆసక్తికరంగా ఉంటాయని సమాచారం. అలియా సైతం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో షూట్ లో పాల్గొంటుందిట. మొత్తానికి కొత్త పెళ్లికూతుర్ని పెళ్లైన కొత్తలోనే హాలీవుడ్ పరుగులు పెట్టిస్తుందన్నది వాస్తవంగా కనిపిస్తుంది. అయితే ఈ ప్రచారంపై ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు.కేవలం జాతీయ మీడియాలో మాత్రమే వస్తోన్న కథనాలివి. స్పై థ్రిల్లర్ గా రూపొందించబడిన ఈ నెట్ ఫ్లిక్స్ ఒరిజినల్ మూవీని టామ్ హార్పర్ దర్శకత్వం వహించారు. స్కైడాన్స్ మీడియా నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇక అలియాభట్ చేతిలో బాలీవుడ్ లో కొన్ని సినిమాలున్నాయి. ఇప్పటికే 'బ్రహ్మాస్త్ర 'షూటింగ్ పూర్తి చేసింది. ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది. 'డార్లింగ్స్'..'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహాని' చిత్రాల్లో నటిస్తుంది. 'డార్లింగ్స్' చిత్రానికి అలియా నిర్మాతగాను వ్యవహరిస్తుండటం విశేషం.

## హరిహర వీరమల్లు" షూట్ పై లేటెస్ట్ సాలిడ్ అప్డేట్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ భారీ సినిమా "హరిహర వీరమల్లు" కోసం అందరికీ తెలిసిందే. విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ బిగ్గెస్ట్ పాన్ ఇండియా సినిమాపై గత కొన్ని రోజులు నుంచి కొన్ని రూమర్స్ అయితే వినిపిస్తూ వచ్చాయి. దీనితో ఇప్పుడు అయితే ఈ సినిమా పై లేటెస్ట్ అప్డేట్ వినిపిస్తోంది.దీని ప్రకారం అయితే మేకర్స్ అయితే నెక్స్ట్ షెడ్యూల్ ని ఈ జూన్ 7 నుంచి స్టార్ట్ చెయ్యాలని చూస్తున్నారట. దీనితో ఈ సినిమా పై రూమర్స్ కి ఒక చెక్ పడినట్టే అని చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాకి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా మెగా సూర్య ప్రొడక్షన్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

# సల్మాన్ మూవీలో జగ్గూ భాయ్ పవర్ఫుల్ రోల్!



జగపతిబాబు .. కొంతకాలం క్రితం వరకూ ఆయన ఓ స్టార్ హీరో. ఫ్యామిలీ ఎంటర్టైనర్లు తీయాలనుకునేవారు ముందుగా ఆయన పేరునే పరిశీలించేవారు. ఆ తరువాత అవకాశాల కోసం ఎదురుచూస్తూ హాల్లో కూర్చున్న రోజులు చాలానే ఉన్నాయని ఆయనే ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ సమయంలోనే ఆయన విలన్ వేషాలు వేయడానికి సిద్ధపడాలని నిర్ణయించుకున్నారు. ఒక స్టార్ ప్రొడ్యూసర్ కి వారసుడు .. కొంతకాలం పాటు తెరపై వెలిగిన స్టార్ హీరో. ఒక్కసారిగా విలన్ వేషాల వైపు వెళ్లాలంటే అది సలహా ఇచ్చినంత తేలిక కాదు.అయినా ఎవరేమనుకుంటే నాకెందుకు? అన్నట్టుగానే జగపతిబాబు ముందుకు వెళ్లారు. 'లెజెండ్' సినిమాతో విలన్ గా మారిన ఆయన ఇక ఇక్కడ పరభాషా విలన్స్ అవసరం లేదని నిర్మాతలు అనుకునేలా చేశారు.మరో వైపున హీరోకి తండ్రిగా .. హీరోయిన్ కి తండ్రిగా కూడా ఫ్యామిలీ టైపు పాత్రల్లోను బిజీ అయ్యారు. తెలుగులో పవర్ఫుల్ విలన్ గా పేరు తెచ్చుకున్న ఆయన అంతకు ముందు హీరోగా చేసినప్పటికంటే ఎక్కువ పేరును సంపాదించుకున్నారు. అంతకంటే ఎక్కువ పారితోషికం అందుకుంటున్నారు. గ్రామీణస్థాయి విలనిజమైనా .. కార్పొరేట్ స్థాయి విలనిజమైనా జగపతిబాబు తరువాతనే అనుకునేలా ఆయన విజృంభించారు. తమిళ .. మలయాళ .. కన్నడ సినిమాల్లోను ప్రతినాయకుడి పాత్రల్లో బిజీ అయ్యారు.అలాంటి జగపతిబాబు తొలిసారిగా ఒక హిందీ సినిమాలో చేస్తున్నారు .. ఆ సినిమా పేరే 'కభీ ఈద్ కభీ దివాలీ'. సల్మాన్ ఖాన్ సొంత బ్యానర్లో ఆయన హీరోగా రూపొందనున్న ఈ సినిమాలో పూజ హెగ్డే కథానాయికగా అలరించనుంది. ఫర్హాద్ సంజీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగు త్వరలోనే హైదరాబాదులో మొదలుకానుంది. ఈ సినిమాలో వెంకటేశ్ ఒక కీలకమైన పాత్రను చేస్తున్నట్టుగా వార్తలు వచ్చాయి. సల్మాన్ కీ .. వెంకటేశ్ కి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. అందువలన సల్మాన్ ఆ పాత్రకి వెంకటేశ్ ను ఆఫర్ చేసినట్టుగా చెప్పుకున్నారు. ఇక ఇప్పుడు మరో కీలకమైన పాత్ర కోసం జగపతిబాబును తీసుకున్నట్టుగా చెబుతున్నారు. గతంలో జగ్గూ భాయ్ కి సల్మాన్ తో చేసే ఛాన్స్ వచ్చినప్పటికీ అనుకోకుండా అది చేజారిపోయింది. ఇక ఇప్పుడు ఈ సినిమాలో జగపతికి కూడా స్థానం దక్కింది. ఈ సినిమాలో ఆయనను ఎలా చూపించనున్నారనేది చూడాలి.

# నెట్ ఫ్లిక్స్ తో జత కలిసిన ఇళయరాజా





కరోనా కారణంగా ప్రేక్షకులలో ఎక్కువ శాతం మంది ఓటీటీలకు అలవాటు పడుతున్నారు. దీంతో ఓటీటీ ప్లాట్ ఫామ్ లు సరికొత్త వెబ్ సిరీస్లతో వీవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. ఇదే తరహాలో ఓటీటీ స్ట్రీమింగ్ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ తాజాగా సూపర్ హిట్ వెబ్ డ్రామా స్ట్రేంజర్ థింగ్స్ సరికొత్త సీజన్ ని స్ట్రీమింగ్ చేయబోతోంది. ఇంత వరకు వచ్చిన సీరీస్ లన్నీ సూపర్ సక్సెస్ కావడంతో ఫోర్త్ సీజన్ అంటే చివరి సీజన్ ని శుక్రవారం నుంచి ప్రపంచ వ్యాప్తంగా స్ట్రీమింగ్ కాబోతోంది. స్ట్రేంజర్ థింగ్స్ కు ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో అభిమానులున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చివరి సీజన్ ని సరికొత్తగా నెట్ ఫ్లిక్స్ అందించబోతోంది. అంతే కాకుండా ఈ సీజన్ తో భారతీయ ప్రేక్షకుల్ని ఆకట్టుకునే క్రమంలో ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజాతో జతకట్టింది. గత కొంత కాలంగా ఇండియాలో వీవర్స్ ని పెంచుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్న నెట్ ఫ్లిక్స్ తాజా వెబ్ సిరీస్ కోసం ఇళయరాజాతో జతకట్టడం ఆసక్తిని రేకెత్తిస్తోంది.సంగీత దిగ్గజం ఇళయరాజా నెట్ ఫ్లిక్స్ లో శుక్రవారం నుంచి ప్రపంచ వ్యాప్తంగా స్ట్రీమింగ్ కానున్న స్ట్రేంజర్ థింగ్స్ ఇండియన్ వెర్షన్ కు సంగీతాన్ని అందించాడు. మ్యూజిక్ వీడియోని ఇటీవలే విడుదల చేశారు. ఇళయారాజా శాస్త్రీయ వాయిద్యాలను చేర్చడం ద్వారా థీమ్ సంగీతానికి భారతీయ సంప్రదాయిక ట్విస్ట్ ఇచ్చారు. ఇళయారాజా అందించిన సంగీతం వెంటాడేలా వుంది.ప్రపంచంలోనే అత్యుత్తమ సంగీత స్వరకర్తలలో ఇళయరాజా ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఆయనని అలా ఎందుకు పిలుస్తారో తాజాగా నెట్ ఫ్లిక్స్ స్ట్రేంజర్ థింగ్స్ కు అందించిన సంగీతంతో మరోసారి రుజువు చేసి అదరగొట్టారు. తాజాగా విడుదల చేసిన మ్యూజిక్ వీడియో చూసిన ఇళయరాజా అభిమానులు అంతర్జాతీయ స్థాయిలో ఈ వీడియోని వైరల్ చేయమని నెట్ ఫ్లిక్స్ ని రిక్వెస్ట్ చేస్తూ పోస్ట్ లు పెడుతున్నారు.

# అప్పుడు నాగచైతన్య..ఇప్పుడు పరశురామ్



డైరెక్టర్ పరశురామ్ వెయిటింగ్ మోడ్ లో వుండాల్సిందేనా? .. నెక్స్ట్ మూవీ కోసం మరి కొంత సమయం ఎదురుచూడక తప్పదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పరశురామ్ రీసెంట్ గా సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యాక్షన్ ఎంటర్ టైనర్ సర్కారు వారి పాట చిత్రాన్ని తెరకెక్కించిన విషయం తెలిసిందే. రీసెంట్ గా విడుదలైన ఈ మూవీ తొలి రోజే ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనని సొంతం చేసుకుంది. తను ఏదైతే ఆశించాడో ఆ స్థాయి విజయాన్ని మాత్రం అందించలేకపోయింది.దీంతో పరశురామ్ స్టార్ డైరెక్టర్ ల లీగ్ లో చేరలేకపోయాడు. భారీ ఆశలు పెట్టుకున్న ఈ మూవీ యావరేజ్ టాక్ ని సొంతం చేసుకోవడంతో పరశురామ్ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఈ సినిమా ఫలితం ప్రభావంతో తను చేయబోయే తదుపరి మూవీ ఆలస్యం కాబోతోంది.వివరాల్లోకి వెళితే.. సర్కారు వారి పాట పట్టాలెక్కడానికి ముందు పరశురామ్ హీరో నాగచైతన్యకు కథ వినిపించారు. అది ఓకే అయింది కూడా. 14 ప్లస్ రీల్స్ బ్యానర్ పై ఈ మూవీని పట్టాలెక్కించాలని ప్లాన్ చేశారు.ఇదే సమయంలో సూపర్ స్టార్ మహేష్ బాబు .. సుకుమార్ వంశీ పైడిపల్లిలని పక్కన పెట్టి కొత్త దర్శకుడి కోసం ఎదురుచూస్తున్న సమయంలో పరశురామ్ కు గోల్డెన్ ఆఫర్ ఇచ్చారు. మహేష్ తో సినిమా అన్నది పరశురామ్ డ్రీమ్ ఈ విషయం తెలిసి తన ప్రాజెక్ట్ ని వెనక్కి నెట్టి పరశురామ్ ని మహేష్ తో సినిమా చేసుకోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు నాగచైతన్య. దాంతో తను చై సినిమాని పక్కన పెట్టి మహేష్ తో సర్కారు వారి పాటని తెరకెక్కించాడు.సినిమా రిలీజ్ అయింది. ఇప్పుడు పరశు రామ్ తన తదుపరి చిత్రాన్ని నాగచైతన్యతో చేయాలని రెడీ అయిపోయాడు. మిడిల్ క్లాస్ యువకుడి నేపథ్యంలో నాగేశ్వరరావు టైటిల్ తో ఈ మూవీని ప్లాన్ చేశాడు పరశురామ్ 14 ప్లస్ రీల్స్ సంస్థ ఈ మూవీని నిర్మించడానికి రెడీగా వుంది. అయితే హీరో నాగచైతన్య మాత్రం ఇమ్మిడియట్ గా ఈ మూవీలో నటించడానికి సిద్ధంగా లేడు. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లని అంగీకరించి వున్నాయి.విక్రమ్ కె. కుమార్ తో చేస్తున్న తొలి వెబ్ సిరీస్ ధూత పూర్తి కావాలి. ఆ తరువాత వెంకట్ ప్రభు డైరెక్షన్ లో అంగీకరించిన ద్వి భాషా చిత్రం పూర్తి కావాలి. దీని తరువాతే పరశురామ్ సినిమాకు డేట్స్ కేటాయిస్తాడట. అంత వరకు పరశురామ్ వెయిటింగ్ మోడ్ లో వుండాల్సిందే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. సర్కారు వారి పాటకు ముందు నాగచైతన్య పరశురామ్ కోసం వేయిట్ చేస్తే ఇప్పుడు తన కోసం పరశురామ్ వేయిట్ చేయాల్సి రావడం విశేషం.

## రికార్డు మైల్ స్టోన్ అందుకున్న "భీమ్లా నాయక్" సాంగ్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రాణా దగ్గుబాటి మరో హీరో పాత్రలో దర్శకుడు సాగర్ కే చంద్ర తెరక్కించిన లేటెస్ట్ సాలిడ్ యాక్షన్ డ్రామా "భీమ్లా నాయక్". పవన్ కెరీర్ లో మరో మంచి హిట్ గా నిలిచిన ఈ చిత్రం భారీ వసూళ్లను అందుకుంది. అయితే ఈ సినిమా సక్సెస్ లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ ఇచ్చిన స్కోర్ గాని పాటలు గాని చాలా కీలక పాత్ర పోషించాయి. పవన్ కెరీర్ లోనే ఒక బెస్ట్ ఆల్బమ్ ని థమన్ అయితే ఈ సినిమాతో అందించాడు.మరి ఈ సినిమా నుంచి ఫస్ట్ రిలీజ్ చేసిన టైటిల్ సాంగ్ అయితే స్టార్టింగ్ లోనే యూనానిమస్ రెస్పాన్స్ ని తెచ్చుకుంది. అలాగే ఈ సాంగ్ లో కనిపించిన కిన్నెర మొగులయ్య కి కూడా అపారమైన కీర్తి ప్రతిష్టలు ఇచ్చిన ఈ సాంగ్ ఇప్పుడు లేటెస్ట్ గా యు ట్యూబ్ లో రికార్డ్ మైల్ స్టోన్ 100 మిలియన్ వ్యూస్ ని క్రాస్ చేసి అదరగొట్టింది. ఇక ఈ సినిమాలో నిత్యా మీనన్ మరియు సంయుక్త మీనన్ లు హీరోయిన్ లుగా నటించగా సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించిన సంగతి అందరికీ తెలిసిందే.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com